
# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక



సూర్యాపేట | మంగళవారం | 23-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:192 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సింగరేణి లాభాలకు ఎసరు

సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది.



### కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం

# సరికాదు

- నష్టపరిహారంగా ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాలని డిమాండ్
- ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- కేంద్రానికి లేఖ రాయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రావడంతో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 7,000 కోట్ల భారీ నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలపై ఇలాంటి భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈ నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం సింగరేణి ఉద్యోగులకు బోనస్ ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. కొత్త జీఎస్టీ విధానం వల్ల తగ్గే ఆదాయాన్ని పూడ్చేందుకు కేంద్రం ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందించాలని కోరారు.

### ప్రజలు స్వదేశీ ఉత్పత్తులకు

# ప్రాధాన్యం ఇవ్వాలి

- జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ మొదలైందని వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధితో పాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయన్న మోదీ
- వ్యాపారులు స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలపై ఒక లేఖను విడుదల చేశారు. ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు రాబోయే తరాల ప్రజల్లో పొదుపును పెంచుతాయని ఆయన అన్నారు. ఈ సంస్కరణల ద్వారా రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈలతో సహా అన్ని వర్గాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధితో పాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని, ప్రతి రాష్ట్రం యొక్క ప్రగతిని వేగవంతం చేస్తాయని ఆయన వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ సరళీకృతం కావడంతో పాటు వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వ కార్యక్రమాల కారణంగా కొన్నేళ్లలోనే 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు.ఆదాయపు పన్నును రూ. 12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణల వంటి కార్యక్రమాలతో ప్రజలకు ఒక్క ఏడాదిలోనే రూ. 2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.దుకాణదారులు స్వదేశీ తయారీ ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రాలు పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.



### నేటి నుంచి

# కొత్త జీఎస్టీ

- 4 శ్లాబుల స్థానంలో ఇకపై 5%, 18%తో రెండే శ్లాబులు
- కారు, టీవీ, నిత్యావసరాలు సహా అనేక వస్తువుల ధరల చౌక
- ప్రతిపక్షాల విమర్శలపై అమిత్ షా స్పందన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కీలక మార్పులు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో భాగంగా పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ మార్పుల ద్వారా దేశంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన సరికొత్త శకం ప్రారంభమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.



### తిరుమల శ్రీవారికి భారీగా అందిన

# విరాళం

- తిరుమల శ్రీవారికి రూ.1.80 కోట్ల విలువైన కానుకలు
- గోకర్ణ మఠం తరఫున స్వామీజీ కానుకల సమర్పణ
- విరాళంగా 15 బంగారు పతకాలు, 2 వెండి పళ్లెంలు

**సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. తాజాగా శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళి జీవోత్తమ మఠం తరఫున స్వామివారికి భారీ విరాళం అందింది. సుమారు రూ.1.80 కోట్ల విలువైన 15 బంగారు పతకాలు, రెండు వెండి పళ్లాలను మఠాధిపతి శ్రీమద్ విద్యాదీశ తీర్థ స్వామీజీ సోమవారం శ్రీవారికి కానుకగా సమర్పించారు.

### సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు

# బహిష్కరించండి



- కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు
- ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు

### యుద్ధం అక్కర్లేదు- పీవోకే

# మనదే

**కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి




పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి.



### బీహార్ ఎన్నికలకు

# కసరత్తు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు
- ఛర్ పూజ తర్వాత మూడు దశల్లో పోలింగ్ యోచన
- నవంబరు 5 నుంచి 15 మధ్య ఎన్నికలు నిర్వహించే అవకాశం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల సందడి మొదలైంది. ప్రస్తుత శాసనసభ గడువు మరో రెండు నెలల్లో ముగియనుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఏర్పాట్లను వేగవంతం చేసింది. రాష్ట్రంలో కీలకమైన ఛర్ పూజ పండుగ తర్వాత ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని భావిస్తున్న ఈసీ, నవంబరు 5 నుంచి 15వ తేదీ మధ్య మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

### వారోత్సవాల వేళ మావోయిస్టులకు

# ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ ఉన్నట్లు సమాచారం




**సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.

### బీజేపీవి బ్యాండ్-ఎయిడ్

# రాజకీయాలు

**మోదీ ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు**



**అమరావతి,సెప్టెంబర్22,(నిజం చెప్తుతాం)**

కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ 2.%వా% సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ తీరు "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది" అని ఘాటుగా విమర్శించారు. ఇన్నాళ్లు పన్నుల భారంతో సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, ఇప్పుడు సంస్కరణల పేరుతో కంటితుడుపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, గత 8 ఏళ్లలో మోదీ ప్రభుత్వం.

# సాయి గూడెంలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతి



ఆలేరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రరూపం దాల్చింది.గ్రామంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు చిన్న పిల్లలపై,రోడ్డుపై నడిచే వారిపై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరుస్తున్నాయి.అలాగే పెంపుడు జంతువులు,గొర్రెలు,మేకలపై దాడులు జరిపి నష్టం కలిగిస్తున్నాయి.ఈ పరిస్థితుల కారణంగా పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు,ప్రజలు సాయంత్రం పూట బయటకు రావడానికి భయపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ప్రజల భద్రతా దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.వీధి కుక్కల నియంత్రణ కోసం సంతాన నిరోధక కార్యక్రమాలు (స్టెరిలైజేషన్) చేపట్టాలని,అవసరమైన చోట్ల వాటిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని,శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# కొలనుపాక కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం




ఆలేరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ కోరుటూరు ఉపేందర్,జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.ఈ సమావేశంలో కొలనుపాక గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా తేరాల బాల శంకర్,ఉపాధ్యక్షుడిగా తేరాల సోములు,ప్రధాన కార్యదర్శిగా తేరాల శంకర్,కోశాధికారిగా తేరాల సిద్ధులు లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు,ఇది మన గౌరవం,మన ఐక్యత,మన భవిష్యత్తు,మన పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు.వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా,మన సంస్కృతికి ప్రతీక,కాలం మారినా మన విలువలు,మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదనీ,సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలని అన్నారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్,గంగాధరి శ్రీనివాస్,గంగాధరి పరమేష్,గ్రామ కులస్తులు కొడెపాక నాగరాజ్ ,తేరాల సంతోష్,తావిటి పాండరి,తేరాల ఇస్తారి,తేరాల మల్లేష్,తేరాల రమేష్,తేరాల సురేష్ ,తేరాల సాయికిరణ్ ,ఉప్పునూతల రాజు,తేరాల నరసయ్య,తేరాల సత్తయ్య,తేరాల వీరయ్య,తేరాల మల్లయ్య కొలనుపాక గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదాడలో పీ.వై.ఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు




ఆలేరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన ప్రగతిశీల యువజన సంఘం (పీ.వై.ఎల్) సెప్టెంబర్ 25, 26 తేదీల్లో కోదాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ యువత అధిక సంఖ్యలో హాజరై తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభ లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు,వైద్య రంగ సమస్యలు,యువతకు ఉపాధి అవకాశాల లోటు వంటి అంశాలను చర్చించారు.ఈ శిక్షణ తరగతులలో పాత మరియు ప్రస్తుత నాయకులు, మార్క్సిస్టు మహోపాధ్యాయులు మరియు వివిధ సామాజిక రంగ ప్రముఖులు యువతకు బోధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీ.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు,శికిలం వెంకటేష్ ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం గ్రామంలో బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

### - శ్రీశ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొదటి రోజు పూజా కార్యక్రమాలు



చౌటుప్పల్,సెప్టెంబర్22 (నిజం చెబుతాం):చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురం బస్టాండ్ ఆవరణలో శ్రీ శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారి పూజా కార్యక్రమాలను పండితులు పెద్ది ప్రభాకర్ శర్మ మరియు శ్రీధర్ శర్మ లు ఘనంగా నిర్వహించారు.అమ్మవారిని మొదటి రోజైన ఆదివారం నాడు బాలాత్రిపుసుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. చాలామంది యువకులు అమ్మవారి దీక్ష తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,భారత సురేందర్ రెడ్డి,చింతల మల్లేష్ యాదవ్,ఏర్పుల ప్రసాద్,గుర్రం పోచయ్య,చిట్టంపల్లి లింగస్వామి భారత రవిందర్ రెడ్డి,రాచర్ల ఈశ్వర్,దొడి లింగస్వామి ముదిగొండ మహేష్ చందుపట్ల సాయి నేత,పక్కిరు వంశీదర్ రెడ్డి,రామస్వామి యశ్వంత్ రెడ్డి,వెంకిరాల శివ,కలగోని వేంకటేష్,ఎల్లంకి శివ,మహాంకళి పృథ్వి,బుర్ర శ్రీకాంత్,బోయిన లింగస్వామి,ఈడ్దుల శంకర్,రవితేజ,అనిల్,సాయి,విక్కీ,వినయ్,భాస్కర్,రామ్,లక్ష్మణ్, అభి,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల వాటా కార్యక్రమంలో.. పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే






రామగుండం సెప్టెంబర్ 22, (నిజం న్యూస్) సింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించింది.మొత్తం రూ.2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు పంచాలని నిర్ణయించింది.ఈ ప్రకారం రూ.802.4 కోట్లు శాశ్వత కార్మికులకు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కార్మికునికి సగటున రూ.1.95 లక్షలు అందనున్నాయి.కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా రూ.5,500 చొప్పున ఇవ్వనున్నారు.పర్మనెంట్ మరియు కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం రూ.819 కోట్లు చెల్లించనుంది.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - అదనపు కలెక్టర్ డి.వేణు



రామగుండం సెప్టెంబర్ 22,( నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా..అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225 లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ.. దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ,పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన ప్రజా ప్రభుత్వం

### - సీఎం, డిప్యూటీ సీఎం కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 22: సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను దసరా పండుగ సందర్భంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విలేకరుల సమావేశంలో తెలిపారు. కాగా, సింగరేణి లాభం మొత్తం రూ.2360 కోట్లు. అందులో కార్మికుల వాటా మొత్తం రూ. 819 కోట్లు. ఒక్కో కార్మికునికి రూ.1,95,610 ఇవ్వనున్నారు. ఈసారి కాంట్రాక్టు కార్మికులకూ రూ.5,500 చొప్పున బోనస్ను చెల్లించనున్నారు. దీంతో, భూపాలపల్లిలో 5,500 కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లను వేరువేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ తరలింపులు

### - బీఎస్పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 22: జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ గ్రీవెన్స్ లో సోమవారం అడిషనల్ కలెక్టర్ పి.అశోక్ కుమార్ కి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఇసుక అక్రమ తరలింపు పై బిఎస్పీ ఆధ్వర్యంలో లేఖ ఇవ్వడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ.. టేకుమట్ల మండల కేంద్రంలోని చలివాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో భారీగా అక్రమ ఇసుక దందా జరుగుతున్న నిత్యం వందలాది ఇసుక ట్రాక్టర్లను అక్రమంగా దళారులు డంపింగ్ చేసి లారీల ద్వారా పట్టణ ప్రాంతాల తరలిస్తున్న సంబంధిత అధికారులు మైనింగ్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ కరువై నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని చలివాగులో ఇసుక తీయడం వలన వరదలు వచ్చినప్పుడు పంట పొలాలు కొట్టుకుపోయిన సందర్భాలున్నాయని ఇసుక ట్రాక్టర్ కు 500 రూపాయల చొప్పున పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల ముందే దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులను స్థానిక ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగి రవి రాష్ట్ర ఈసీ మాజీ మెంబర్ బచ్చల రామస్వామి జిల్లా ఇన్చార్జ్ మేకల ఓంకార్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గామాత...



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 22:భూపాలపల్లి, మంజూరునగర్ లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. సోమవారం నవరాత్రులు మొదటి రోజు కనకదుర్గా అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు హిమాన్స్ త్రివేది అమ్మవారికి అభిషేకం,అర్చన మరియు మహా చండీ పారాయణం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డి – జ్యోతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# శతాబ్ది సంబరాల్లో నవంబర్ 29న మ్యూజికల్ నైట్ మల్లెమాల శ్యాంప్రసాద్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల సెప్టెంబర్ 22, (నిజం చెపుతాం)**
బాదేపల్లి జెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 29న మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో మల్లెమాల శ్యాంప్రసాద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కలుసుకుని మ్యూజికల్ నైట్ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. బాదేపల్లి హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 27, 28, 29 మూడురోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో చివరిరోజున మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అందుకోసం శ్యాంప్రసాద్ ను కలుసుకుని మ్యూజికల్ నైట్ నిర్వహణపై చర్చించి నిర్ణయం వెల్లడించారు. హై స్కూల్ విద్యార్థులతోపాటు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున మ్యూజికల్ నైట్ కు హాజరయ్యేలా కసరత్తు చేస్తున్నారు. మ్యూజికల్ నైట్ నిర్వహణ పట్ల ఎ శతాబ్ది ఉత్సవ కమిటి అధ్యక్షుడు బి.రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటరమణాచార్యులు, ఉపాధ్యక్షులు సత్యం, పెద్దిబాలు, ఇబ్రహీం, వెంకటేశ్, గోపాల్, అర్గనైజింగ్ కార్యదర్శి కంచుకోట ఆనంద్, సంతోష్ చారి, శ్రీనుచారి, ప్రకాశ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# సెప్టెంబర్24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా నాయకులు హెచ్. యాకయ్య**



తొర్రూరు సెప్టెంబర్ 22(నిజం చెప్పుతాం)విలీన సభ పోస్టర్ ను తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో రెండు ప్రాంతాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు హెచ్చు యాకయ్యా మాట్లాడుతు దేశంలో ప్రజలను విభజించి పాలించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ ఫాసిజం పేరుతో ప్రజల మధ్యన మతకల్లోలం సృష్టిస్తూ మైనాటి వర్గాల హక్కులకి భంగం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాలను,అక్రమాలను ప్రశ్నించే వాళ్ళపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలకు, ప్రజలకు రక్షణ గా ఉన్న విప్లవ కారులను ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందని అన్నారు. ఈదేశంలో ప్రశ్నించే గొంతుకులను తొక్కి పడుతూ మాట్లాడే హక్కు లేకుండా ప్రభుత్వం చేయాలని చూస్తోందన్నారు.అందుకనే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ పార్టీలు విలీనం అవుతున్నాయని,ఇకనుండి రెండు విప్లవ సంస్థలు సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రజల కోసం పని చేయాలనే నిర్ణయానికి వచ్చాయని అన్నారు. ఈనెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,విద్యార్థి,మేదావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జాటోత్ బిక్షపతి కి సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ (అశోకన్న వర్గం)కి సంబంధం లేదు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి





**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం,డి ఆర్ డి ఓ పి డి ఉ మాదేవితో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి






**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.కృష్ణయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశాలనుసారం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న దేగ నాగిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వెహికల్ చట్టం మరియు పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సుబ్బిరామిరెడ్డికి ఐదు వేల 700 కోట్ల రుణ రూపాయల రుణమాఫీయా??

**- ప్రభుత్వాలు ధనికులకు కొమ్ముగాస్తారా???**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు**

**తమ్మెర విశ్వేశ్వరరావు , ఓమ బిక్షపతి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు.**




తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 22(నిజం చెప్పుతాం)రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రెండు లక్షల పంట రుణమాఫీ ఇంతవరకు రైతాంగానికి పూర్తిగా జరగలేదు కానీ బ్యాంకులు సుబ్బరామిరెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులకు మాత్రం ఐదు వేల 700 కోట్ల రుణమాఫీ వెంటనే జరిగిపోయింది దీనివల్ల దేశాల్లో ప్రజలకు తిండి పెట్టే రైతాంగం వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం అయిన రైతాంగాన్ని మాత్రం ఆదుకొని ఈ ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల శ్రీమంతులకు మాత్రం రుణమాఫీ పేరు మీద పేద మధ్యతరగతి ప్రజలు దాచుకున్న డబ్బును మాత్రం రుణమాఫీ ఇచ్చి హక్కు వీళ్ళకు ఎవరిచ్చారు సుబ్బరామిరెడ్డి ఆస్తులు తాకట్టు పెట్టిన అతని ఆస్తులను జప్తు చేయకుండా ఆస్తులను వేలంపాట వేయకుండా ఐదు వేల 700 కోట్ల రూపాయలు ఇంత పెద్ద మొత్తాన్ని ఏ విధంగా మాఫీ చేయడం జరిగిందో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంకుల కూడా జవాబు చెప్పవలసిన పరిస్థితి చెప్పవలసి ఉన్నది. ఈ ప్రభుత్వాల మీద ఎంతో నమ్మకం తోటి ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు వేద మధ్యతరగతి కుటుంబాలకు సహాయం చేయకుండా కోటీశ్వరులకు మాత్రమే సాయం చేసే పద్ధతిని ఇప్పటికైనా మానుకోవాలని రైతాంగాన్ని వ్యవసారంగాన్ని ఆదుకోవటం కోసం రైతులకు పంట రుణమాఫీ అని రెండు లక్షల వరకు సంపూర్ణంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఈ రోజున ఎస్బిఐ స్థానిక బ్రాంచ్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్ అమ్మాపురం శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి కంటయపాలెం కార్యదర్శి శ్యాంసుందర్ తొర్రూరు గ్రామ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న , గిరిజన సమాఖ్య నాయకులు అజ్మీర వీరన్న, పసుల యాకయ్య, మహిళా సంఘ నాయకులు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైన ముచ్చుమారి విద్య శ్రీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) మహబూబ్నగర్ రాంరెడ్డి గూడెం లో రెసిడెన్షియల్ కళాశాలలో సిఇసి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న ముచ్చుమారి విద్య శ్రీ రాష్ట్ర స్థాయిలో షూటింగ్ బాల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,జాతీయస్థాయి పోటీలకి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అధ్యక్షులు గోపాల్ సార్ ,నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్యాంజనేయులు, అదేవిధంగా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ మరియు మక్తల్ లో ప్రముఖ నాయకులు విద్యశ్రీని సన్మానించడం జరిగింది. అంచలంచలుగా ఎదుగుతూ మరిన్ని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని వారందరూ విద్యశ్రీని అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 90 శాతానికి పైగా మార్కులు సంపాదించడంతోపాటు ఆటల్లో మేటిగా ముందుకు సాగిపోవడని చూసి కుటుంబ సభ్యులు ఆనందంతో ఉ ప్పొంగిపోయారు.ఎన్ని ఆర్థిక సమస్యలున్నా నా కూతురుని గొప్ప స్థాయిలో చూడడమే లక్ష్యమని తండ్రి నరేందర్ ప్రకటించాడు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ, అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకి సెలెక్ట్ అయిన విద్య శ్రీ ని అభినందించారు.

# వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేవారు,పరిశుభ్రత,సురక్షిత విధానాలు పాటించాలి..



రామగుండం సెప్టెంబర్ 22, (నిజం న్యూస్) వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేవారు పరిశుభ్రత,సురక్షిత విధానాలు పాటించాలని అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు.లోక్ కళ్యాణ్ మేళా లో భాగంగా.. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమ వారం చిరువ్యాపారులకు భారత ఆహార భద్రత,ప్రమాణాల సంస్థ(ఎఫ్ ఎస్ ఎస్ ఎ) రూపొందించిన నియమావళి పై మెప్మా ఆద్వర్యంలో శిక్షకులు ఈశ్వర భరద్వాజ్ చే అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా..నిర్వహించిన కార్యక్రమంలో..అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ,ఆహారం ద్వారా సంక్రమించే అనారోగ్యాలను నివారించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఎ రూపొందించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. పని చేసే కార్మికులు శుభ్రతా ప్రమాణాలు పాటించడం, నాణ్యమైన ముడి సరుకులు వినియోగించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం ఆహార పదార్థాల విక్రయశాలల కు తప్పనిసరని అన్నారు. వ్యాపార అభివృద్ధి కొరకు బ్యాంకుల సహకారంతో వీధి వ్యాపారులకు ఇస్తున్న సబ్సిడీ రుణాలు,క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో..నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,మెప్మా డి ఎం సి మౌనిక,సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ప్రియ దర్శిని,శమంత తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో..సోమవారం లింగాపూర్ ఎక్స్ రోడ్డు లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా,ఆయన స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...జన సమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల పరిశుభ్రత పై దృష్టి పెట్టి లింగాపూర్ ఎక్స్ రోడ్డు బస్ స్టాప్ పరిసరాలను పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సంధర్భంగా..అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు,జవాన్ల తో పాటు,ఎకో వారియర్స్ సంస్థ ప్రతినిధులు శివ కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులే ప్రజల దేవుళ్ళు

**- ఇంచార్జి ఎం పి డి ఓ. ఎం ఎస్ ఎన్ రెడ్డి**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా: కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెద్దాడ గ్రామపంచాయతీ ఏరియాలో హైస్కూల్లో సోమవారం రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛహి సేవ లో భాగంగా వారు గ్రామాలలో చేసే పారిశుధ్య సేవకు సిబ్బందిని కొనియాడారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రజా దేవుళ్ళు పారిశుధ్య సిబ్బంది అన్నారు. పెదపూడి మండలం, పెద్దాడ గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మెడికల్ సిబ్బందిచే మెడికల్ క్యాంపు ను ఇన్చార్జి ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి మన్యం శ్రీనివాసరావు చౌదరి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ప్రజా పారిశుధ్య దేవుళ్ళు అయిన బంగారు నాగేశ్వరరావు, కిలాడి లోవరాజుఇలస సన్యాసిరావులకు ఆరోగ్య సిబ్బంది అయినా ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ పి సుకుమార్, పురుషోత్తం, ఆశాలు కలిసి ఆరోగ్య పరీక్షలు జరిపారు. బిపి,షుగర్, హిమోగ్లోబిన్, హార్ట్ రైటింగ్, చర్మ సంబంధమైన వ్యాధుల గురించి పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూలు హెడ్మాస్టర్ మూర్తి,మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మన్యం శ్రీనివాసరావు చౌదరి, ఇన్చార్జి ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి కలిసి స్కూలు విద్యార్థులకు పరిసరాల శుభ్రత పై, పారిశుధ్యం పై,చేతులు శుభ్రంగా కడుక్కోవడం వల్ల కలుగు లాభాలపై ఇండ్లలో తడి పొడి చెత్తలు వేరుచేసి ఇవ్వడవల్ల సమాజానికి కలుగు మేలు మొదలగు విషయాలు ఐఇసి ఆక్టివిటీస్ ద్వారా తెలియచెప్పారు.

# గాయత్రి విద్యానికేతన్ లో.. నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...

రామగుండం సెప్టెంబర్ 22,( నిజం న్యూస్) పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం నిర్వహించిన,ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లె%శీ%కి శ్రీనివాస్ అన్నారు.ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని,విధి నిర్వహణలో..మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ.. తరచూ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారిచే గుండె సంబంధిత పరీక్షలైన 2డి ఎకో,ఈసీజీతో పాటు బీపీ,షుగర్ కు సంబంధించిన పరీక్షలను గుండె వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్ డాక్టర్ లు నిర్వహించారు.విరాజ్ ఆసుపత్రి,పెద్దపల్లి వారిచే ఉచిత దంత పరీక్షలు,విద్యార్థినీ విద్యార్థులకు మహిళా డాక్టర్ చే పరీక్షలు, శరత్ మాక్స్ విజన్ వారిచే కంప్యూటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా..350 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో.. కరెస్పాండంట్ రజినీ దేవి,పూదరి దత్తాగౌడ్, డా.రాజ్ కుమార్,డా.విష్ణు చంద్రిక,ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్,ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.



# స్వయంభూ శ్రీ కాలభైరవ ఆలయంలో అమావాస్య పూజలు హెూమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ బాగాయత్ లో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలుఅందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామి వారికి ఉదయం 7.గం నుండి పంచామృత అభిషేకం, మహా హారతి, హెూమము అన్నదానం ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర, నారీకేల కంద దీపారాధన చేసి భైరవ అనుగ్రహం పొందారు ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ద్వారా తీర్థప్రసాదాలు తీసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి షామీర్పేట్ వినోద్ రెడ్డి కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగా రమకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు




# దసరా దుర్గ మాత నవరాత్రిల ఉత్సవాలు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 22 నిజాంసాగర్ మండల కేంద్రంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రో త్సవములు సోమవారం 22 సెప్టెంబర్ 2025 నుంచి గురువారం 2 అక్టోబర్ 2025 వరకు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరగనున్నాయి. ఆదివారం సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని భక్తులు మేళ తాళాల నడుమ ట్రాక్టర్ ట్రాలీ లో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై దుర్గ దేవి" నినాదంతో గ్రామాన్ని మార్మోగించారు. వాతావరణమంతా భక్తి ఉత్సాహంతో నిండిపోయింది. శరన్నవరా త్రోత్సవంల తొలి రోజు అమ్మవారు దుర్గాదేవి, అవతారంలో దర్శనం ఇస్తారు. తర్వాత రోజు బాలాత్రిపురసుందరీ దేవి , గాయత్రి దేవి, అన్నపూర్ణ దేవి, లలిత దేవి, మహాలక్ష్మి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిషాసుర వర్దిని రూపాయలలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారు. అలంకరించబడి ఉత్సవాలు ముగుస్తాయి. ప్రతిరోజు జరిగే ప్రత్యేక పూజలు, అవతారాల అలంకరణలు భక్తులలో ఆధ్యాత్మిక భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పండితులు చెప్తున్నారు. "శ్రీ దుర్గా దేవి" శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ స్వరూపాలలో ఆరాధించడం వలన దైవ కటాక్షం లభిస్తుంది. భక్తుల హృదయాల్లో దివ్య శక్తి మేల్కొంటుంది. అని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు." శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ, నర్సింగ్ రావు పల్లి భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కటాక్షం పొందాలని కోరుతుంది. మరియు నర్సింగ్ రావు పల్లి గ్రామ ముదిరాజ్ లు పెద్దమ్మ తల్లిని దుర్గామాతల వాళ్లు పూజలు చేస్తారు మరియు నర్సింగ్ రావు పల్లి గ్రామ ప్రజలకు ఆరోగ్యవంతంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని నవరాత్రుల ఆ దుర్గామాతకు ముదిరాజులు ఘనంగా పూజలు చేశారు

# అత్యంత భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవములు

సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిమొదటి రోజు 22/09/2025 సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవములు రెండు చోట్ల ఘనంగా నిర్వహిస్తున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా జూలూరుపాడు ఏన్కూరు వైరా సింగరేణి కొణిజర్ల మండలాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తున్నారు శ్రీ బాలా త్రిపురసుందరి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదటి రోజు బాల్యం ద్వైవత్వంతో సమానమని నిరూపిస్తారు బాల రూపం తర్వాతనే వేరు వేరు కథలు వేరు వేరు రూపాలు అన్నీ వస్తాయి అందరిలోను ద్వైవాన్ని చూసే భారతీయ సంప్రదాయంలో స్త్రీ శిశువులలో ద్వైవత్వాన్ని ఆపాదించి పూజించే సంప్రదాయం ఈ నవరాత్రుల ప్రారంభం రోజులో మనకు కన్పిస్తుంది అతి తీవ్రమ్మైన శక్తిని ఒకేసారి ఉపాసించడం కాకుండా క్రమానుగతికంగా చిన్న శక్తినుంచి పెద్ద శక్తివరకు కొలిచే ఈ నవరాత్రి ఉత్సవాలలో బాలాత్రిపురసుందరి ఆరాధన అవుతుందిత్రిపురుని భార్య త్రిపుర సుందరీ దేవి అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరి దేవి అని అర్థం మనస్సు బుద్ధి చిత్తం అహంకారం బాల త్రిపుర సుందరిదేవి ఆధీనంలో ఉంటాయిఅభయ హస్త ముద్రతో అక్షరమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి నిత్య సంతోషం కలుగుతుంది త్రిపుర సుందరిదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతషోడశ విద్యకు ఈమే అధిష్ఠాన దేవత కాబట్టి ఉపాసకులు త్రిపుర సుందరి దేవి అనుగ్రహం కోసం బాలర్చన చేస్తారు అసలు బాల త్రిపుర నామమే పరమ పవిత్రమైన నామము త్రిపుర సుందరి అని అమ్మని పిలవడములో ఒక రహస్యము ఉంది అమ్మ అయ్య వారి దాంపత్యం భలే గమ్మత్తుగా ఉంటుంది ఇవిడేమో త్రిపుర సుందరి దేవి అయ్య వారు ఎమో త్రిపురాంతకుడు ఆది దంపతులు వారి తత్వము కుడా అటువంటిదిత్రిపుర సుందరి అంటే మనలోని మ్ముడు అవస్తలు జాగృత్ స్వప్న సుషుప్తి! ఈమూడు అవస్థలు లేదా పురములకు బాల అధిష్ఠాన దేవత!ఈమూడు పురములను శరీరముగా చేసుకొని ఈ జగత్తు అంతటిని అనుభవింపచేస్తు బాలగా అమ్మవారు వినొదిస్తుంది మనము ఎన్ని జన్మలు ఎత్తిన ఈ ముడు అవస్థలులోనే తిరుగుతు ఉంటాము కేవలం ఉపాధులు మాత్రమే మారుతాయిఅటువంటి తల్లి ఈ రూపములో మనలోనే ఉంది ఆవిడ ఆత్మ స్వరూపురాలు ఆవిడను పూజిస్తే జ్ఞానము కలిగి తానే శివ స్వరూపము తో చైతన్యము ప్రసాదించి మోక్షమునకు అనగా పరబ్రహ్మతత్వం వైపు నడిపిస్తుందిబాలా త్రిపురసుందరి ఆవిర్భావం గురించి మనకి బ్రహ్మాండ పురాణంలో కథ ఉన్నది అది లలితా సహస్రంలో కూడా మనకు వస్తున్నది భండాసురునియొక్క పుత్రులు ముప్పైమంది వీళ్ళు అవిద్యా వృత్తులకు సంకేతం వారు యుద్ధానికి వచ్చినప్పుడు ఈ శక్తి




సేనలన్నీ కూడా భయపడతాయి ఆ సమయంలో బాలా త్రిపురసుందరి దివ్యమైన రథాన్ని ఎక్కి బయలుదేరి వచ్చింది ఆ రథం పేరు కన్యక అనబడే రథం పైగా హంసలు లాగుతున్నటువంటి రథం ఆ ఒక్క తల్లి ముప్పైమంది భండాసుర పుత్రులనూ సంహరించింది వాళ్ళు సామాన్యులు కారు ఇదివరకటి యుద్ధాలలో ఇంద్రాదులను కూడా గడగడలాడించినటువంటి వారు అంత భయంకరమైన భండ పుత్రులు వారందరినీ ఒక్క తల్లే కేవలం ఒక్క అర్థచంద్ర బాణంతో సంహరించిందిట అది ఈ తల్లియొక్క ప్రత్యేకత అంటే బాలగా కనపడుతున్నా శక్తికి ఏమీ తక్కువలేదు బాలోపాసనలో ఉన్నటువంటి విశేషమంతా ఇతివృత్తంలోనే మనకు కనపడుతున్నది పైగా బాల ఆరాధన ప్రాణశక్తి ఆరాధనగా చెప్పబడుతున్నది అందుకే ఆవిడ హంసలు కూర్చిన రథంపై రావడం అంటే హంసలు అంటే శ్వాసలు అని అర్థం ఉచ్ఛ్వాసనిశ్వాసాత్మకమైన శ్వాసని ప్రాణశక్తిని అక్కడ హంసగా ఉత్ప్రేక్షించారు ఆ విధంగా అమ్మవారి ఆరాధనలో ఈ ప్రాణశక్తిని మూల ప్రాణశక్తిని ఆరాధించడమే బాలారాధనగా చెప్పబడుతున్నది ఈ బాలా త్రిపుర సుందరీ మంత్రము సిద్ధి పొందినటువంటి వారు మాత్రమే అటు తర్వాత షోడశిని ఆరాధించడానికి అర్హులవుతారు శ్రీవిద్యలో ఒక భాగంగా ఉన్న బాలా విద్య ఒక ప్రత్యేక విద్యగా కూడా చాలామందిచేత ఆరాధింపబడుతోంది ఈరోజు బాలా మహా త్రిపురసుందరీ రూపంగా ఈ రోజు చేసి ఇక్కడనుంచి నవరాత్రుల ఆరాధన కొనసాగిస్తున్నాం ఓం శ్రీ మాత్రే నమః శ్రీ మహాలక్ష్మి శ్రీ శారదా మాత్రే నమః

# నూతనంగా డీఐ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్-1 మెయిన్ రోడ్డులో మంచినీటి పాత పైప్ లైన్ పగిలి మంచినీటిలో మురుగు నీరు కలిసి కలుషిత నీరు రావడంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డీఐ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ శివరాం ప్రసాద్, గోవిందరెడ్డి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీ నారాయణ నేమూరి మహేష్ గౌడ్ రమణ శివ దుర్గయ్య బాబూరావు, నరేష్, దండెం నరేందర్ నిసార్ అహ్మద్ గోరి కాలనీవాసులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)ఐటీ, పరిశ్రమల శాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు ను మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకి ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ సి కి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44,45 లోని యన్ ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టి.ఎస్.ఐ.సి మౌలాలి ఐల వారికీ ప్రభుత్వం అప్పగించడం జరిగింది అని ఆయన అన్నారు.ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వంస్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు మిమ్మల్ని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఎన్ ఎఫ్ సి కిఅనుకోని కడుతున్న ప్రవారీ గోడను ఆపాలని కోరారువెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ను రాచకొండ సీపీ కి ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగిందీ.సానుకూలంగా స్పందించడం తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ నాగరం బాబు దుర్గయ్య బాలు నాయక్ శంకర్ నాయక్ రవి గంగాధర్ రమణ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లోకి ముదిరాజుల జల్లు

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరిక**



పాలేరు, సెప్టెంబర్ 22 ( నిజం చెపుతాం న్యూస్ )పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# తేజశ్రీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**- హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు డాక్టర్ తేళ్లూరి చిన్న యేసు.**



తల్లాడ సెప్టెంబర్ 21 (నిజం చెప్తాను) ఈరోజు కల్లూరు మండలం విశ్వనాథపురం గ్రామంలో వృద్ధులకు దివ్యాంగులకు దాతలు తేల్లూరి తేజశ్రీ అండ్ భాను తేజ హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు మరియు హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేల్లూరి చిన్న యేసు పాస్టర్ కంచ పోగు కుటుంబరావు ఖమ్మంపాటి శ్రీనివాసరావు సావిత్రమ్మ ఆశ వర్కర్ నరసింహారావు మురళి చిన్న పుల్లయ్య సత్యనారాయణ నరసింహారావు రామారావు వీరికి సమక్షంలో 23 మంది వృద్ధులకు ఈరోజు దుప్పట్ల పంపిణీ కార్యక్రమము చేయటం జరిగినది అదేవిధంగా రాబోయే రోజుల్లో దివ్యాంగులకు అనాధలకు వృద్ధులకు ఆశ్రమము ప్రభుత్వం వారిచే దాతల సహాయం చే వృద్ధాశ్రమం కట్టించటం జరుగుచున్నది అని తెలియజేయటం జరిగినది దాతలు ఎవరైనా ఉంటే వృద్ధులకు అనాధలకు ఆదుకునే విధంగా ఉండాలని తెలియజేస్తూతేజశ్రీ అండు భానుతేజ గత 20 సంవత్సరముల నుండి వృద్ధుల పట్ల అనాధలు పట్ల దివ్యాంగులు పట్ల దుప్పట్లు అన్నదాన కార్యక్రమంలో ఎన్నో మంచి కార్యక్రమంలో చేస్తూ ఉన్నారు

# ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ సంబరాలు

**- ఆదర్శ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు, సెప్టెంబర్ 22(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని ఆదర్శనగర్ గ్రామం నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంగిలిపూలతో బతుకమ్మ సంబరాలతో మొదలయ్యాయి. ఆదర్శ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలతోపాటు అదే కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు.రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దోసపాటి రాధాకృష్ణ ఇంకా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "ఛలో భద్రాచలం-ఆదివాసీల ధర్మ యుద్ధం" పోస్టర్ ఆవిష్కరణ

**- మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో, "ఛలో భద్రాచలం %-% ఆదివాసీల ధర్మ యుద్ధం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ 28-09-2025 తేదీన ఘనంగా జరగనుంది.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు తాటి సత్యనారాయణ, కన్వీనర్ గనిబోయిన చిపిరయ్య, మాజీ జెడ్పీటీసీ బట్టావిజయ్ గాంధీ, సున్నం భిమరాజు, బొర్రా భద్రయ్య, పొడియం నరేంద్ర, కురసం వెంకన్న, గోవింద్, మెండి బాస్కర్, దనసరి శ్రీను, సంపకం నాగేరావు, ముర్రం రాంబాబు, పాయం రాజు, కణితి దేవ, కాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మంచినీటి పైప్లైన్ పనుల పరిశీలన చేసిన కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



అంబర్‌పేట్, సెప్టెంబర్ 22: (నిజం చెబుతాం )అంబర్‌పేట డివిజన్‌కు చెందిన న్యూ పటేల్‌నగర్‌లో శివాలయం వెనుక గల ప్రాంతంలో జరుగుతున్న మంచినీటి పైప్లైన్ పనులను కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలోని బస్తీలలో గత కొంతకాలంగా త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రజల వినతుల మేరకు మరియు బస్తీ అభివృద్ధి దృష్ట్యా ఇటీవల కొత్త పైప్లైన్ పనులను ప్రారంభించాం. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించాను. అలాగే, దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని తవ్వకాలకు గురైన రోడ్లపై ప్యాచ్‌వర్క్ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించాను," అని అన్నారు. ఈ పరిశీలనలో వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి దుర్గ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మి, నజయ్ ముదిరాజ్, తిరుపతి, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి ప్రసాదం ను అందించిన ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,కేవీ రావు, రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అత్యంత భక్తి , మర్యాద పూర్వకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం వెంకటేశ్వర స్వామివారి దివ్య ఫోటోను కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ లు కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కెప్టెన్ వీరరాఘవ రెడ్డి సేవలను స్మరించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)కెప్టెన్ వీర రాజారెడ్డి జయంతి సందర్భంగా ఆయన మన దేశానికి చేసిన సేవలు మర్చిపోలేనివని అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ హబ్సిగూడ సర్కిల్లో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం




**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మరియు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపిన మల్లేష్, సంధ్య**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్ లోనీ గణేష్ నగర్ నివాసులు మల్లేష్ సంధ్య లకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి కార్పొరేటర్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది అనంతరం మల్లేష్ సంధ్యా లకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆభయం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ చర్యల శ్రీనివాస్ శ్యామ్ బంటి మొదలగు వారు పాల్గొన్నారు

## ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం



పాలేరు, సెప్టెంబర్ 22 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కంటి వైద్య శిబిరంలో డాక్టర్ పుల్లయ్య కంటి వైద్య నిపుణులు( సి యచ్ సి నెలకొండపల్లి)వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొన్ని దాదాపు 62 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరము అయినవారికి రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు, ఈ కార్యక్రమం లో ఆయుష్ హెూమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సి యచ్ ఓ మధుసుధణరావు ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయినరామారావు సూపెరవైజర్స్ లత,పద్మావతి స్టాఫ్ నర్స్ కుమారి, శారద, అప్తమాలీక్ ఆసిటెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు

**-26 ఏళ్ల సంప్రదాయానికి మరింత వైభవం**

**- సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు, సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని ఆదర్శనగర్ గ్రామంలో సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు ఎంతో శ్రద్ధగా, ఆనందోత్సాహాలతో అలంకరించి ఆడిపాడుతూ సంబరాలు జరిపారు.గత 26 ఏళ్లుగా నిరంతరాయంగా సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ, తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను కూడా అదే ఉత్సాహంతో నిర్వహించడం విశేషం. కాలనీవాసులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలదండలతో బతుకమ్మను అలంకరించి, ఒక లయలో చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలను ఆలపించారు. పూల సువాసనలతో, పాటల లయతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మికత, సాంస్కృతిక రంగులతో కళకళలాడింది.

### తొమ్మిది రోజుల వైభవం..

బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకతలతో కొనసాగుతుంది. బొడ్డెమ్మతో ప్రారంభమై ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మలతో సాగిపోతుంది. ప్రతి రోజుకు ప్రత్యేకత, ప్రత్యేక అర్థం ఉంటుంది. చివరి రోజు సద్దుల బతుకమ్మను జలాశయాల్లో లేదా బావుల్లో నిమజ్జనం చేయడం సంప్రదాయం. ఈ నిమజ్జనం ప్రక్రియలో స్త్రీలు, పిల్లలు, పురుషులు అందరూ పాల్గొని సామూహిక ఆనందాన్ని పంచుకుంటారు.

### పాటల్లో జీవన సత్యాలు...

బతుకమ్మ పాటల్లో తెలంగాణ స్త్రీల జీవన శైలి ప్రతిఫలిస్తుంది. కష్టసుఖాలు, బంధుత్వం, ప్రేమ, ఆప్యాయత, భక్తి, భయం అన్నీ ఈ పాటల్లో అద్దం పట్టినట్టు కనబడతాయి. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఆడపిల్లలు, స్త్రీలు ఒకే స్వరంలో పాడినప్పుడు ఆ వాతావరణం సాంప్రదాయం, సాంస్కృతిక గౌరవం, ఆధ్యాత్మిక భక్తి అన్నింటినీ ప్రతిబింబిస్తుంది.

### తెలంగాణ సాంస్కృతిక ప్రతీక..

వెయ్యి సంవత్సరాలుగా కొనసాగుతున్న బతుకమ్మను తెలంగాణ ప్రజలు తమ ఇంటి ఆరాధ్య దేవతగా భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ పండుగకు మరింత ప్రాచుర్యం లభించి రాష్ట్ర సాంస్కృతిక ప్రతీకగా నిలిచింది. ఇప్పుడు తెలంగాణ గుర్తింపులో బతుకమ్మకు ఒక ప్రత్యేక స్థానం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వైభవాన్ని మరింత అద్భుతంగా మార్చారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ నృత్యం చేస్తూ పండుగను ఒక మహాసంభరంగా సుందరయ్య నగర్ వాసులు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అందరూ సహకరించారు.

# బి.టి.పి.ఎస్ అవినీతి -భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్

**- మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్, జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయి గూడెం గ్రామం, 22 సెప్టెంబర్ 2025: భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి.టి.పి.ఎస్ %-% చిక్కుడు గుంట) నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, భూ నిర్వాసితుల హక్కుల సమస్యపై లోతైన చర్చ జరిగింది. 2015 నుండి న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఆదివాసి భూ నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్, జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర డిమాండ్ చేశారుసాంబాయి గూడెం గ్రామంలో బి.టి.పి.ఎస్ భూ నిర్వాసితులతో జరిగిన సమావేశంలో, 1420 ఎకరాల భూమి ఆదివాసుల నుంచి తీసుకుని నిర్మించిన బి.టి.పి.ఎస్ ప్రాజెక్ట్ లో 641 మంది భూ నిర్వాసితులు ఉన్నప్పటికీ, కేవలం 73 మందికే ఆర్ %డ% ఆర్ ప్యాకేజ్, ఉద్యోగాలు కల్పించబడ్డాయని, 357 మంది గిరిజనేతరులకు మాత్రమే ప్రయోజనాలు అందించబడ్డాయని చందా లింగయ్య దొర తెలిపారు.సభలో ఆయన, ఒక గిరిజన జాతి అయిన చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పై చేపట్టిన విచారణపై వెలుగుచెప్పగా, గతంలో అవినీతి కేసులలో పాల్పడిన ఇతర బి.టి.పి.ఎస్ మరియు రెవిన్యూ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే ఈ కుట్రను బహిర్గతం చేస్తానని హెచ్చరించారు.

భూ నిర్వాసితుల డిమాండ్లు
భూ నిర్వాసితుల కమిటీ తాత్కాలికంగా నిర్ణయించిన డిమాండ్లు ఇలా ఉన్నాయి:

1. భూమికి బదులు భూమి లేదా మార్కెట్ రేటు కంటే 5 రెట్లు ఎక్కువ చెల్లింపు.
2. ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు దాటిన వ్యక్తికి ప్రత్యేక ప్యాకేజ్ రూ.5.50 లక్షలు
3. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించడం.
4. ప్రతి గ్రామపంచాయతీలో వీటీడీఏలు ఏర్పాటు చేసి, బి.టి.పి.ఎస్ లోని అన్ని కాంట్రాక్ట్ పనులు వీటీడీఏలకు అప్పగించడం.
5. ప్రతి కుటుంబ సభ్యులకు నెలకు ₹5000 చొప్పున 20 సంవత్సరాల వరకు ఆర్థిక సాయం.
6. ప్రతి భూ నిర్వాసితునికి గృహ నిర్మాణం.
7. బి.టి.పి.ఎస్ పరిసర 10 కిలోమీటర్ల ప్రాంతంలో అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, త్రాగునీరు, పరిశుభ్రత, రోడ్లు, ఉపాధి హామీ, ఉద్యోగ భద్రత వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం.
8. భూ నిర్వాసితుల కమిటీ, దసరా పండుగ తర్వాత జిల్లా కలెక్టర్ మరియు పి.ఓ ఐటీడీఏలను కలసి వీటి ఆమోదం పొందిన తర్వాత, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి, పంచాయతీరాజ్ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తో కలిసి డిమాండ్ల సాధన కోసం సమన్వయం చేపడతారని నిర్ణయించారు.

సమావేశంలో హాజరైన ప్రముఖులు సభలో చందా లింగయ్య దొర, గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గొగ్గల (ఆర్.కె.) రామకృష్ణ దొర, మణుగూరు డివిజన్ అధ్యక్షులు కొమరం శ్రీను, భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షురాలు కుంజ వెంకటరమణ, ఉపాధ్యక్షులు చీడెం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మడి గౌతమి, సభ్యులు గోపాల్, కుంజ ఆదిలక్ష్మి, పూనేం విజయలక్ష్మి, ం మంగమ్మ, ఎనిక రజిని, పొడెం నరసమ్మ, మడకం శ్రీను, చిడం ఉషారాణి, పూనేం ఉష, చిడం లక్ష్మయ్య, కనితి సత్యం, పూనేం సురేంద్ర, మేకల కనకయ్య, వాగబోయిన వినోద్, నాలి మహేష్, ఉకె ప్రవీణ్ శరం, బన్నీ కారం ముత్తయ్య, ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు హాజరయ్యారు.సుమారు 200 మంది భూ నిర్వాసితులు, యువత, మహిళలు హాజరయ్యారు.


## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ సెప్టెంబర్ 22( నిజం చెపుతాం )నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామానికి చెందిన గేడం గిరిజాబాయి కి అనారోగ్యం కారణం వల్ల హాస్పిటల్ లో 120.000 వేయిల రూపాయలు ఖర్చు కాగా సీఎం ఆర్ ఎఫ్ కి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వద్ద అప్లై చేసుకోగా హాస్పిటల్ లో ఖర్చు అయిన మొత్తానికి ఈ రోజు రూ. 60,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఈరోజు గిరిజబాయి భర్త గేడం జూగెందర్ కి నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు గిరిజ బాయి వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ టిఆర్ఎస్ నాయకులు సబ్లె ప్రతాప్ సింగ్. సబ్లె సంతోష్ తదితరులు ఉన్నారు

## యూరియా కొరత తీర్చాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేత!!

జన్నారం,సెప్టెంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో యూరియా కొరత ఉందని ఆ కొరత తీర్చాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు యూరియా లేక అల్లల్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం రైతులు వేసుకున్న వరి పైరు పొట్ట దశకు చేరుకున్న తరుణంలో, సరిపడ యూరియా లేకపోవడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు.గత ప్రభుత్వంలో రైతులకు యూరియా కొరత లేకుండా అందించారు అన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా దొరకడమే గగనమైందన్నారు.యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిల్చోని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్క పాస్ బుక్కు ఒకే యూరియా బస్తా ఇవ్వడం సరికాదన్నారు.ఎకరానికి ఒక యూరియా బస్తా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నేరడిగొండ సెప్టెంబర్ 22(నిజం చెపుతాం )నేరడిగొండ మండలం లోని తర్నం కే గ్రామం లో డాక్టర్ స్వప్న ఆర్ బి ఎస్ కే సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్నవారికి రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షలు చేశారు అనంతరం రోగులకు ఉచిత మందుల పంపిణీ చేశారు డాక్టర్ స్వప్న రోగులతో మాట్లాడుతూ అందరూ శుభ్రంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని జ్వరాలు వస్తే వస్తే డాక్టర్లను సంప్రదించాలని రక్త పరీక్షలు చేయించుకోని మందులు వాడాలని మూఢనమ్మకాలను నమ్మకూడదని ఎప్పుడు ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారని అవసరమైతే పెద్ద ఆసుపత్రికి పంపిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



ఫార్మసిస్ట్ ఓం ప్రకాష్. ఏఎన్ఎంలు సుజాత గంగామణి మందుల శ్యామల అంగన్వాడి ఎరేకర్ ఉమా. ఆశ ఆనంద భాయి తదితరులు ఉన్నారు

# మల్లిఖార్జున స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడ సెప్టెంబర్ 22, (నిజం చెపుతాం): ఇచ్చోడ మండలంలోని పురాతనమైన శ్రీరిచెల్మ గ్రామంలో శివాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా సోమవారం పడవ మీద వెళ్ళి ప్రత్యేక పూజలు చేసిన బోథ్ నియోజకవర్గ ప్రజలకు దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపి ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉండి పాడిపంటలు బాగా పండి రైతులకు మంచి దిగుబడి రావాలి కోరుకున్నారు .అదేవిధంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అతి పురాతన శివాలయం అని ఆయన అన్నారు.

# అట్టహాసంగా జనం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్**
**-భూక్య జాన్సన్ నాయక్**







జన్నారం, సెప్టెంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుగా వారిని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేవారని,సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు.అలాగే ప్రజా సమస్యలను మీడియా ద్వారా ముందుకు తీసుకువచ్చి వాటి పరిష్కారానికి మీవంతు కృషి చేయాలని జర్నలిస్టులను కోరారు.ఇట్టి కార్యక్రమంలో జన్నారం మండల మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు జగన్ సింగ్ టి యు సి ఐ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దళిత్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)కేజీబీవీ నా టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కుక్కు స్కావెంజర్ అటెండర్ డే అండ్ నైట్ వాచ్మెన్ స్లీపర్ పోస్టులను పెంచి భర్తీ చేయాలి సిబ్బందికి పని భారం తగ్గించాలి కుక్కు స్కావెంజర్ స్లీపర్ వాచ్మెన్ పోస్టులకు పదవ తరగతి విద్యార్థితో నిబంధనలను తొలగించాలని ప్రభుత్వ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లపై సోమవారం రోజున హైదరాబాద్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్ పి డి) కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళుతున్న కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగస్తుల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా . పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని




డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ నాటించి వర్కర్లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. డిమాండ్లపై ఈరోజు ఎస్ పి డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులతో అరెస్టులు చేయించడం తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, సమస్యలను పరిష్కరించకుండా అరెస్టులు చేయించడం అన్యాయం అని మండిపడ్డారు.ఈ అరెస్టులను ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# ఈవీఎంల గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ



కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

నేరడిగొండ సెప్టెంబర్ 22(నిజం చెపుతాం ) నేరడిగొండ మండల యువ నాయకుడు గోపు అనిల్ యాదవ్ (ఎక్స్ ప్రెస్ కార్ కేర్ యజమాని) తండ్రి శంకర్ యాదవ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ నిర్మల్ లోని ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆయన వెంట నాయకులు యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు



# భైంసాలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





సెప్టెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా: భైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలో కొలువైన శ్రీ సింహ సహిత విజయ దుర్గ మాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఉత్సవాల్లో భక్తుల కోరికలు తీరుతున్నాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని నమ్ముతున్నారు. గత సంవత్సరం స్వయంభువుగా వెలసిన ఈ అమ్మవారిని దర్శించుకోవడానికి, మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

పండుగ విశేషాలు:

- ప్రతిరోజు: ఉదయం, సాయంత్రం హారతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- అన్నదానం: 11 రోజుల పాటు భక్తులకు అన్నదానం ఉంటుంది.
- ముడుపులు: భక్తులు తమ కోరికలు తీరాలని రాగి చెట్టుకు ముడుపులు కడుతున్నారు.
- భక్తుల సందడి: చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు.

# ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతుల ఆలయలా సందర్శన





సెప్టెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బీజేపీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా దిలవార్‌పూర్ మండలం, కదిలే గ్రామంలోని పాపేశ్వరాలయాన్ని ఆయన దంపతులు సందర్శించారు. అక్కడ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు శాలువా, తీర్థ ప్రసాదాలు అందజేశారు.మహేశ్వర్ రెడ్డి దంపతుల దసరా పూజలు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ పట్టణంలోని బంగాల్పేట్ శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఘనంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బీజేపీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్మల్‌లో జరిగాయి. ఆయన తన నివాసంలో కుటుంబసభ్యులతో, నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో కలిసి వేడుకలను జరుపుకున్నారుఈ సందర్భంగా మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ఆలయాల్లో పూజలు చేశారు. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో పండ్లు, భోజనం పంపిణీ చేశారు. పట్టణంతో పాటు పలు మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు.

# నిర్మల్ జిల్లా పోలీసుల సేవలు మరింత చేరువ

సెప్టెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులు కృషి చేయాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ఆమె ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించి, వారి వినతులు, ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరంగా న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలుగుతుందని తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావడం వల్ల వాటిని త్వరగా



పరిష్కరించవచ్చని ఎస్పీ చెప్పారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. పారదర్శక విధానంలో బాధితులకు సత్వర న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# సారంగాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి పొద్దుటూరి నర్సారెడ్డి 95వ జయంతి వేడుకలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రం లోని సోమవారం రోజున మాజీ మంత్రి పొద్దుటూరి నర్సారెడ్డి 95 వ జయంతి వేడుకలను సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినరు. సారంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రధాన ఆసుపత్రిలో పేషెంట్లకు అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఆనాడు రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు భూ చట్టం వచ్చిన తర్వాత పేదలకు భూములను పంపిణీ చేశారు. మాజీ మంత్రి వర్యులు నరసన్నబాపు నర్సా రెడ్డి పేరు స్వర్ణ ప్రాజెక్టుకు పేరు పెట్టాలని సారంగాపూర్ మండల ప్రజల తరపున కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిర నారాయణ రెడ్డి, అడెల్లి పోచమ్మ దేవస్థాన చైర్మన్ సింగం భోజ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య, అడెల్లి, మార్కెట్ డైరెక్టర్ లు బట్టు భోజన్న, నాగోరావ్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి



సురేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్ మహమ్మద్,మాజీ అడెల్లి చైర్మన్ ఉట్ల రాజేశ్వర్,స్వర్ణ ప్రాజెక్టు మాజీ చైర్మన్ ఓలత్రి నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి,జగదీష్ జ్ఞానేశ్వర్ ఎస్.కె సలీమ్, దాసరిలక్ష్మణ్, దాసరి రమేష్,లక్ష్మణ్ రావు పటేల్,నారాయణ రెడ్డి, రమణ,కేకే రావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్‌గా డి మోహన్ రావు

(సెప్టెంబర్ 22నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) జిల్లా ఎన్‌జీసీ సమన్వయకర్త డి. మోహన్ రావు పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎన్‌జీసీ డైరెక్టర్ డబ్ల్యూజీ ప్రసన్నకుమార్ జారీ చేసిన నియామక ఉత్తర్వులను నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న చేతుల మీదుగా మోహన్ రావు అందుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ భోజన్న మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని మోహన్ రావుకు సూచించారు.

శాంతియుతంగా పరీక్షలు...నిర్మల్‌లో తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్వహించిన డీఈడీ పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. పదవ తరగతి పరీక్షలకు 47 మంది విద్యార్థులకు 33 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 41 మందికి 25 మంది, డీఈడీ పరీక్షలకు 54 మందికి 52 మంది హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ తనిఖీ చేశారు.



# గ్రామస్తులు అడిగిన వెంటనే 5 హై లైట్స్ ఇప్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

- పొచ్చెర గ్రామానికి అన్నివిధాల అండగా ఉంటా - ఆడే గజేందర్



బోథ్ సెప్టెంబర్ 22,(నిజం చెపుతాం) బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామస్తులు ప్రతి సంవత్సరం దేవి నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు అందరూ కలిసి నిర్వహిస్తారు .... నిర్వహణ దగ్గర రాత్రిపూట చీకటిగా ఉందని లైట్స్ అవసరం ఉన్నాయి అన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు... అడిగిన వెంటనే 5 లైట్స్ ఇప్పించిన ఆడే గజేందర్ గారికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు మరియు నవరాత్రులకు మా గ్రామానికి రావాలని కోరారు ఈ ఆడే గజేందర్ గారు పొచ్చెర గ్రామానికి అన్నివిధాల అండగా ఉంటానని ఏ అవసరం ఉన్న తనకు తెలుపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ నవీన్ రెడ్డి, యం గంగా రెడ్డి, జి మనోహర్ రెడ్డి, ప్రవీణ్, యం ఆశన్న, రాజేశ్వర్, ఏ రాజేశ్వర్ రెడ్డి, సి నరేష్ రెడ్డి, కే గంగారెడ్డి, యం దశరథ్, నారాయణ, బి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణాలు పనులు వేగంగా చేపట్టాలి

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి,**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి ముఖ్యమంత్రి, జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్న జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ముఖ్యమంత్రి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

లోకేశ్వరం, సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ మురికి నీరుకు స్థావరంగా మారింది. అనారోగ్యానికి గురైన రోగులు ఈ మురుగునీటి దాటుకుంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు మంచి వాతావరణం కోరుకునే పరిస్థితి లు కానీ ఇక్కడ రోగాలను రెట్టింపు చేసే పరిస్థితి నెలకొంది. మురికి నీటితో నీటి కుంటల తలపిస్తున్న నీటిని చూసి రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు అధికారిక యంత్రంగా మొద్దు నిద్రలో ఉన్నట్టు ఉందని అందుకే వారికి ఈ సమస్య కనిపించడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొవాలని స్థానికులు కోరుతున్నారు.



# జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరాత్రుల్లో ప్రతి రోజు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరగాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ తమ కార్యాలయాల్లో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగ జరపాలని, సద్దుల బతుకమ్మ రోజున ఊరేగింపులో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులలో రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం ప్రాంతాల్లో లైటింగ్, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సద్దుల బతుకమ్మను నిర్వహించేందుకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ మాసం'కు సంబంధించిన గోడ ప్రతిని అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి ఈ హరిభువన్, సిడిపిఓ సరిత, అధికారులు పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వాలి...

**- మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వాలి.**

**- బి.ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 22/నిజం చెపుతాం న్యూస్:ఇందిరమ్మ ఇండ్లు మండలం లో ఒకే గ్రామానికి కాకుండా అన్నీ గ్రామాలకు ఇవ్వాలి. లిస్టు ప్రతీ గ్రామంలో గ్రామ పంచాయతీ లో పెట్టాలి. అర్హులైన పేద ప్రజలకు పార్టీలకు అతీతంగా ఇవ్వాలి. చాలా మంది ఇండ్లు వస్తాయని వున్న పాత ఇల్లుని కూలకొట్టుకొని దయనీయ పరిస్థితి లో వున్నారు. గతంలో కెసిఆర్ ఇచ్చిన రైతుబంధు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, పెన్షన్ మాదిరిగా అందరికి ఇవ్వాలి. ఇప్పటికే యూరియా దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. అధికారం లో రావటానికి మీరు ఇచ్చిన హామీలు తులం బంగారం, స్కూటీలు, రైతు రుణమాఫీ, కెసిఆర్ కిట్, రైతులకు బోనస్, గ్యాస్ సబ్సిడీ, 2లక్షల ప్రభుత్వఉద్యోగాలు, ఫీజు రిఎంబర్స్మెంట్ ఇంకా చాలా మీరు చెప్పిన హామీలు ఇవ్వలేదు. రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల తరుపున పోరాడతామని మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు తెలిపారు.

# నేరేడుచర్ల 3, అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

**- అంగన్వాడి సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 22/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల- 3 అంగన్వాడి కేంద్రంలోపోషణ మాసంలో భాగంగా సోమవారం ఈ సీ. సీ.ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 3- 6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యని అందించడం ద్వారాపిల్లలుమానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందుతారని ,మెదడు ఎదుగుదల 80% ఐదు సంవత్సరాలలోపు ఉంటుంది. కాబట్టి పోషక విలువ కలిగిన మంచి ఆహారాన్ని పిల్లలకి అందించాలనిహా హా సూపర్వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి తెలియజేశారు.హాహాఅసెస్మెంట్ ద్వారా ఏ విధమైన అభివృద్ధి సాధించారో తెలుసుకోవడం పిల్లలకి నేర్పించినటువంటి కార్యక్రమాల్ని పిల్లలతో చేయిస్తూ తల్లిదండ్రులకు చూపిస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిపిల్లల తల్లులు, అంగన్వాడి టీచర్ పాపమ్మ, శాంతి పాల్గొన్నారు.

# నవీన బతుకమ్మ ఉత్సవాలు బాసరలో సంస్కృతి సంప్రదాయాల మేళవింపు





సెప్టెంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం )బాసర ఆర్జీయూకేటీలో బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ ఉత్సవాలను ఆర్జీయూకేటీ కల్చరల్ కమిటీ నిర్వహించింది. ఈ వేడుకల్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్యాంశాలు: ఉపకులపతి ఆచార్య ఎ.గోవర్ధన్, కల్చరల్ కమిటీ కన్వీనర్ డా.కె.రాములు, అసోసియేట్ డీన్ ఆఫ్ ఇంజినీరింగ్, అసోసియేట్ డీన్ ఆఫ్ సైన్స్ %ఆ% హ్యూమానిటీస్, ఆల్ హెచ్ఓడీలు, డాన్స్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ సిరసాని పవన్ కుమార్ మరియు ఇతర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపకులపతి గోవర్ధన్ మాట్లాడుతూ, విద్యార్థులు బతుకమ్మను అందంగా పేర్చినట్లుగా తమ జీవితాలను కూడా అందంగా నిర్మించుకోవాలని సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలలో అత్యంత ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మలు తయారు చేసిన అధ్యాపకులు, విద్యార్థులకు బహుమతులు అందించారు.కల్చరల్ డాన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బతుకమ్మ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

# నాణ్యమైన విత్తనయిరైతన్నకు నేస్తం

**- డాక్టర్ వి శ్రీధర్ సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త**




నేరేడుచర్ల, సెప్టెంబర్ 22/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం, దిర్శించర్లగ్రామాలలో సోమవారం డాక్టర్ వి. శ్రీధర్ సీనియర్ శాస్త్ర వేత్త వ్యవసాయ పరిశోధన స్థానం,కంప సాగర్ నుంచి వరి పొలాలని పరిశీలించడం జరిగినది. రైతులకు పరిశోధన కేంద్రం లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి వస్తుంది అని తెలిపారు. పరిశోధన కేంద్రం లో అభివృధి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తి ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టారువరిలో చీడ పీడల నివారణ చర్యలు తీసుకోవాలని మరియు బెరుకులని తీసి విత్తన అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.వరిలో ఆకు మచ్చ తెగులుకు స్టాఫ్ పటాస్ అడుగు తున్నాడు2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి,సుడిదోమ ప్రారంభ దశలో నివారణకు పైమెట్రో జాయిన్ 0.6గ్రాములు ఒక లీటర్ నీటికి, మరియు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములుం స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి దుబ్బు చేసే దశలో మాత్రమే పిచికారి చేయాలి.పోషకాల లోపం లేకుండా న్యూట్రియన్స్ ని పిచికారి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి షేక్. జావేద్, ఏ.ఈ.ఓ. అన్వేష్, రైతులు పాల్గొన్నారు.

# వేపల సింగారం గ్రామం లో మండల ప్రాథమిక పాఠశాల యందు బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభోత్సవం

**- మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండ రెడ్డి**



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో మిట్టగూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పూజించే సంప్రదాయం మన తెలంగాణ ప్రజలకే సాధ్యం తెలంగాణ రాకముందు మన ప్రాచీన కలలు అంతరించిపోతున్న వేళలో తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగినది ప్రకృతిలో వికసించే పూలను రంగురంగు పూలతో బతకమని పేర్చి మొదటి రోజు ఎంగిలిపు బతుకమ్మ పెట్టి గౌరమ్మ కు పూజలు చేసి ఆటపాటలతో ఆడవారు సంతోష సంబరాలతో ఈ పండుగలు చేసుకుంటారు ఆడవారు ప్రత్యేకించి చేసుకునే పండగ మన బతుకమ్మ పండగ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి మాజీ ఎంపిటిసి రెక్కల శింబి రెడ్డి మాజీ నెంబర్ సామలహరి లీల బ్రహ్మారెడ్డి కుందూరు శ్రీనివాస్ రెడ్డి గోపిరెడ్డి రాజమోహన్ రెడ్డి కుందూరు పెద్ద కోటిరెడ్డి పెద్దారపుచిన్న శంకర్ శ్రీనివాస్ చడపంగు వెంకటేశ్వర్లు అలాగే శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దుర్గాదేవి నవరాత్రులు ఈరోజు ఉదయం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేయడం జరిగినది ఈరోజు నుండి తొమ్మిది రోజులు పాటు దుర్గాదేవి అమ్మవారు రోజుకు ఒక అవతారంతో పూజలు అందుకుంటుంది కావున ఈరోజు రెండవ రోజు అటుకుల బతుకమ్మ గా బతకమ్మ ఆటపాటలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీ ముడేం రాధాగోపరెడ్డి దేవాలయ గుడి చైర్మన్ కదర వెంకటరెడ్డి మాజీ వైస్ సర్పంచ్ కర్ల సావిత్రి వీరారెడ్డి పిఎసిఎస్. డైరెక్టర్లు మాజీ వార్డ్ మెంబర్ అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు ఈ కార్యక్రమాలు పాల్గొని విజయవంతంగా నిర్వహించినారు



# నోటీసులు సరే...విచారణ సజావుగా సాగేనా ?




నాగారం సెప్టెంబర్ 22. నిజం చెపుతాం ఉద్యోగుల ప్రవర్తనపై స్థానిక స్థాయిలో తీవ్ర చర్చ జరుగుతుంది. సంబంధిత విభాగాలకు ఫిర్యాదులు వెల్లువేత్తడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చినంత మాత్రాన సమస్య పరిష్కారం అవుతుందా ? అసలు విచారణ పారదర్శకంగా జరుగుతుందా ? అన్నదే ఇప్పుడు ప్రజల మధ్య సందేహంగా మారింది. వారిపై వరుసగా వచ్చిన ఆరోపణలు విషయం సీరియస్ గా మారాయి. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకొని నోటీసులు జారీ చేశారు. నోటీసులు చేతికి చేరడంతో విషయానికి మరింత ప్రాధాన్యత వచ్చింది. ఇక అసలు పరీక్ష ఇప్పుడే విచారణలోనే ఉంది. నిజానిజాలు బహిర్గతం కావాలంటే విచారణ న్యాయంగా, ఎలాంటి రాజకీయ, ఒత్తిళ్ల లేకుండా జరగాలి. ఏది ఏమైనా నోటీసులు జారీ కావడంతో విచారణ మొదలైనట్టే,కానీ సజావుగా సాగుతుందా అన్న ప్రశ్నకే ఇప్పుడు అందరి దృష్టి నిలిచిపోయింది

# స్మశాన వాటిక రోడ్డు ధ్వంసం గురించి మున్సిపాలిటీకమిషనర్ కు వినతిపత్రం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల గోవిందపురంలోని స్మశాన వాటిక స్మశాన వాటికకు పోయే దారి ఆక్రమణ రోడ్డు ధ్వంసం జరిగిన విషయాల గురించి హుజూర్నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ కి గోవిందపురం ప్రజలు దరఖాస్తు చేయడం జరిగింది అనంతరం మున్సిపల్ కమిషనర్ మరియు హుజూర్నగర్ ఆర్ ఐ రెవిన్యూ విలేజ్ అధికారి వచ్చి పరిశీలించడం జరిగింది. వారు ఈ విషయాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పిఎసిఎస్ డైరెక్టర్ రాయల వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు ఉండేటి రాజా బొల్లేదు ధనమ్మ పాశం కోటమ్మ దేవిశెట్టి వేణు పాలపాటి నరసింహారావు ధనుంజయ దాసరి రాములు పాలపాటి నరేష్ కంకనాల పుల్లయ్య గొట్టిముక్కుల రాములు ఊదరి పార్ధు గొర్రె వీరబాబు ఇట్టి మల్ల రవి చుట్టుగోల నాగయ్య శిరం శెట్టి గోపి



భూక్య వెంకట్ తుమ్మ కొమ్మ అరుణ్ బండి క్రాంతి బండి సదాశివ దగ్గుపాటి మహర్ష శిరం శెట్టి కలమ్మ రెంటాల కోటి తదితరులు పాల్గొన్నారు

# నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా సాయి నియామకం

నాగారం సెప్టెంబర్ 22. నిజం చెపుతాం తుంగతుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నాగారం మండల కేంద్రానికి చెందిన కొలిపాక సాయి కుమార్ ను నియమిస్తూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు అభివృద్ధి పనులను సామాజిక మధ్యమాల ద్వారా ప్రజలలోకి చెరవేయాలని సూచించారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.నూతనంగా నియమకమైన నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ను శాలువాతో సన్మానించారు

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలోస్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం భాగంగాహుజూర్నగర్ నందు గల శ్రీనివాస సినిమా థియేటర్ దగ్గర నుండి ప్రియదర్శిని జూనియర్ కాలేజ్ వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలో భాగంగా రోడ్ సైడ్ డంప్ చేయబడిన చెత్తను , పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి అట్టి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించి , పరిసర ప్రాంతాలు బ్లీచింగ్ వేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, సానిటరీ జవాన్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీతారాములు, చంద్రశేఖర్ రెడ్డి



మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# అనారోగ్యం కారణంగా మనస్థాపనతో వ్యక్తి ఆత్మహత్య

నేరేడుచర్ల, సెప్టెంబర్ 22/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో అనారోగ్య కారణాలవల్ల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నామృతుడు రామ్ గురుస్వామి తండ్రి నాగయ్య, వయసు 32 సంవత్సరాలు, కులం మాదిగ, వృత్తి ఆటో డ్రైవర్, నివాసం చింతబండ కాలనీ నేరేడుచర్ల టౌన్. ఇతను గత 5 సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాదు



నందు చికిత్స తీసుకుంటున్నాడు. అతను అనారోగ్య కారణాల వలన జీవితం మీద విరక్తి చెంది మనస్థాపనతో తేదీ 21-09- 2025 రోజున రాత్రి సమయంలో నేరేడుచర్ల లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గల ఒక చెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు, మృతుని భార్య రామ్ లావణ్య, వయసు 25 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది నేరేడుచర్ల ఎస్సై . ఏ. రవీందర్, తెలిపారు.

# ఐ ఎన్ టి యు సి కార్మిక సమావేశం





హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ టౌన్ ఇందిరా భవన్ కార్మికులకు వరం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం,- ఎరగాని నాగన్న గౌడ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,:: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని 25 లక్షల మంది బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ బోర్డులో నమోదైన కార్మికుల కొరకు, పెంచిన ఎక్స్గ్రేషియాల పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగినది, ఇందిరా భవన్ హుజూర్నగర్ లో ఏర్పాటుచేసిన ఐఎన్టియుసి కార్మికుల సమావేశంలో, నాగన్న మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వ నంతగా బిల్డింగ్ వర్కర్స్ కోసం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కగౌరవ మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు, కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గార్లు మరియు మిగతా మంత్రి వర్గంతో కలిసి, కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయానికి, కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, బిల్డింగ్ వర్కర్స్ కోసం గత 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును, ఆరంభించి కార్మికులకు, యాక్సిడెంట్ ఎక్స్గ్రేషియారెండు లక్షలు నార్మల్ డెత్ ఎక్స్గ్రేషియా 60 వేల రూపాయలుగా ఆరంభించటం జరిగినది, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు మరియు అంగవికలరులకు కూడా, కార్మికకుటుంబాల కు చెందిన,విద్యార్థులకు, ఈ స్కీం ద్వారా లబ్ధి చేకూరుతూనే ఉన్నది, ఇటీవల మంత్రివర్గ సమావేశంలో, అట్టి ఎక్స్గ్రేషియాను ఆరు లక్షల నుండి పదిలక్షలకు పెంచడం, లక్ష 30 వేల నుండి రెండు లక్షలకు పెంచటం, హర్షించదగ్గ విషయమని, అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న 30000 మంది కార్మికుల సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించుటకు గాను, కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ జాప్యం లేకుండా అందించడం గాను, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఐఎన్టీయూసీ అనుబంధ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నుండి హర్షం వ్యక్తం చేయుచున్నట్లు నాగన్న గౌడ్ తెలిపినారు, అదేవిధంగా ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అనేక కంపెనీలలో ఐఎన్టీయూసీ గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించుటలో భాగంగా, కుక్కడం విశాఖ వి బోర్డు కంపెనీలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో విజయం పొందిన కార్మికులు యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగన్న ను,ఘనంగా సత్కరించినారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులుమేళ్లచెరువు ముక్కంటి, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, ఎసబ్ల్యుసియూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం వీరయ్య, విశాఖ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకపంగు నాగయ్య ,సోమ వెంకన్న, పోల గాని శ్రీనివాస్, కందుల శీను, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి విక్రమ్, అప్జల్, సంజీవరెడ్డి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీలో చేరిన నాయకులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 నిజం చెబుతాం న్యూస్ హుజుర్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, అడ్వకేట్ పిడమర్తి చంద్రయ్య , కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డిఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు అధ్యక్షతనఎమ్మెల్సీ అంజిరెడ్డి సమక్షంలో అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ శాఖ వారిని సాదరంగా ఆహ్వానిస్తుందని అలాగే భారతీయ జనతా పార్టీ శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అంత్యోదయ స్ఫూర్తితో, అదేవిధంగా దేశాన్ని అభివృద్ధి చేయడం కోసమే పనిచేస్తుందని తెలిపారు.ఈ క్రమంలో



ఎంతో మంది ప్రముఖులు, మేధావులు భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని వారందరికీ కూడా సాగర స్వాగతం పలుకుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు

# కనకదుర్గమ్మ ఉత్సవాలను ప్రారంభిచిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ హుజూర్ నగర్ సీతారాం నగర్ లో కనకదుర్గ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి సంబంధించిన కాల్వకట్ట బజార్ లో డేర్ అండ్ డాషింగ్ యూత్, రామాలయం ముందు శ్రీరామ యూత్ , ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ముందు సీతారాం నగర్ యూత్ , సంపంగి నరసింహ ఇంటి వద్ద నవ యువత యూత్ ఆధ్వర్యంలో గల నాలుగు విగ్రహాలను కొబ్బరికాయ కొట్టి, పూజ కార్యక్రమాలు లతో ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ ఐన బతుకమ్మ పండుగ తో పాటు గా,11 రోజుల పాటు జరుగు దుర్గామాత దసరా ఉత్సవాల్లో భాగంగా, మండపాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతోటి పండగను ఘనంగా నిర్వహించాలని, ఆయా ఆయా కమిటీ సభ్యులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా కులమతాలకు అతీతంగా పండుగను విజయవంతం చేయాలని వారు కోరారు , కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కోదాడ రోడ్డులో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా మేళ తాళాలతో, టపాసుల మోతలతో



తీసుకో రావడం జరిగిందని, విగ్రహాల వద్ద ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు, చిన్న పిల్లలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించ నున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓర్స్ వెంకన్న తోట ఉపేందర్, తోట ఉపేందర్, పిల్లి శివశంకర్ ,వెన్నం శ్రీను,వెన్నం నరసింహారావు మూలకలపల్లి రాము, తురక రమేష్, గణపరపు సైదులు, గుండెబోయిన నవీన్, గణపారపు గోపి, ధార నరసింహారావు, బడేటి లింగరాజు, గండు సతీష్, కన్నెబోయిన నవీన్, చక్రాల గోపి, చారు గాండ్ల వెంకటేశ్వర్లు రావులపాటి సైదులు,సంపంగి రాము, పెందుర్తి సతీష్ కొమరబోయిన వెంకట్, కోడి వినయ్, చిక్కుల సాయికుమార్, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం...





గండిపేట్, సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం): ఇబ్రహీం బాగ్ కు చెందిన స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ గ్రామ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తో పాటు పలువురు సీనియర్ నాయకులను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ మండల పరిధిలోని ఇబ్రహీం బాగ్ లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఇబ్రహీం బాగ్ గ్రామ ప్రజలకు దహన సంస్కారాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. 17 ఎకరాల గైరాన్ భూమి స్థలం ప్రభుత్వం స్మశాన వాటికకు కేటాయించడంతో దశాబ్దాలుగా దహన సంస్కారాలు చేసుకొని సమాధులను నిర్మించుకోవడం జరిగిందని గ్రామస్తులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తో పాటు మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లకు వినతి పత్రాన్ని స్మశాన వాటిక పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అందజేశారు. స్మశాన వాటిక స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పరిష్కరించేందుకు కృషి చేస్తామని గ్రామ స్మశాన వాటిక పరిరక్షణ సభ్యులకు హామీ ఇచ్చినట్లు ఆ కమిటీ అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాద్ తెలిపారు. మాజీ ఎంపీ విహెచ్. హనుమంతరావు తో పాటు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లకు కూడా సమస్యను వివరించామని చెప్పారు. ఈ సందర్భంగా వారు కూడా స్పందిస్తూ స్మశాన వాటిక స్థలం విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి ఇబ్రహీంబాగ్ ప్రజలకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామ ప్రముఖులు రాజు వస్తాద్, దయానంద్, వి ఎస్ రాజు, సురేష్ పటేల్, రాకేష్ పటేల్, పరమానందం, విశాల్ పటేల్, ప్రశాంత్ పటేల్, సాయి, పరుశురాం, శ్రీనాథ్ లు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ఐమాక్స్ లైట్లు ప్రారంభోత్సవం

జడ్చర్ల సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ పెద్ద అదిరాల గ్రామంలో సోమవారం ఎంపీ డీకే అరుణ నిధులతో సహకారంతో ఐమాక్స్ లైట్ లు ఆన్ చెయ్యడం జరిగింది పెద్ద అదిరాల గ్రామం రమేష్ జీ ఆధ్వర్యంలో ఐమాక్స్ లైట్ ఆన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు యట రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొండ గణేష్ గుప్తా ఎస్టి మోర్చా మహేందర్ నాయక్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలి

**- పాలడుగు వెంకట కృష్ణ గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

గోవిందరావుపేట ప్రతినిధి సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) మంగళవారం మేడారం వనదేవతల ఆశీర్వాదం కోసం మరియు మేడారం జాతర పనులను పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



# జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగం

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 22 (నిజం న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు,జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి,



రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డీఎఫ్ఓ బి.విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ , తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటీ, మైనింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మతతత్వ విధానాలను ఎదుర్కుంటూ పార్టీ బలోపేతానికి విధానాల రూపకల్పన

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,22 (నిజం న్యూస్)సిపిఐ25వ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రం లో చండిఘర్ లో 21నుండి 25వరకు జరుగుతుండగా రెండవ రోజు మహబాద్ ప్రతినిధులు బి విజయ సారథి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా విజయ సాథి మాట్లాడుతూ ఈ మహాసభల అత్యంత ప్రాధాన్యత కలిగినవి, పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న క్రమంలో ,దేశం లో మునుపెన్నడూ చూడని విధంగా ఫాసిస్ట్ శక్తుల ప్రభావం పెరుగుతూ, మరో పక్క నిరుద్యోగం, పేదరికం పెరుగుతున్న%శీ%దున వీటి పై ఈ మహాసభల లో చర్చించి పోరాటాలకు రూపకల్పన, పార్టీ బలోపేతానికి స్పష్టమైన విధానాలు రూపొందించనున్నట్లు తెలిపారు.



# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు దశలవారీగా పోరాటాలను ఉధృతం చేద్దాం

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునగంటి రాజయ్య.**

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 22(నిజం చెప్పుతాం)డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు దేశ ల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజయ్య అన్నారు. నాలుగవ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన లబ్ధిదారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న మాట్లాడుతూ, గత మూడు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాల ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం నుండి గాని, అధికారుల నుండి గాని ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 45 రోజులు సమయం ఇచ్చిన అధికారులు ఎక్కడ జాడ కనపడడం లేదని, ఎప్పటి వరకు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడతారు అనుకుంటే, అధికారులు కూడా అబద్ధాలు చెప్పేవారు అయ్యారని వారు సందర్భంగా గుర్తుకు చేశారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కడితే గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు పంచలేదు. ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఈ డబల్ బెడ్ రూమ్ లను పంచడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి కఠిన ఇండ్లు నిరుపయోగంగా



ఉన్నాయని, వాటిని వెంటనే అర్హులైనటువంటి లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ, లబ్ధిదారులందరినీ కలుపుకొని దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలని వారు అన్నారు. ఈనెల 23న పట్టణ కేంద్రంలో లబ్ధిదారులందరితో కలిసి ర్యాలీ నిర్వహించాలని, 27వ తేదీన ఆర్డీవో ఆఫీస్ ముందు నిర్వహించే మహాధర్నా కు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరి కలుపుకొని మహాధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల కమిటీ సభ్యులు జముల శ్రీను, దొనక దర్గయ్య ,ఎండి నజీర్, తిమ్మిడి రవి, గడల మల్లయ్య, సాయిలు, ధర్మయ్య, ఎండి షమీనా, శోభ, వరలక్ష్మి ,శ్రీలత , రెడ్డెబోయిన అరుణ, రేణుక , సరిత, నాగమణి ,అమీనా, సౌజన్య, యాకమ్మ ,కమలమ్మ, స్వరూప భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ మాత శరనవరాత్రిఉత్సవాలు

తొర్రూర్ టౌన్ సెప్టెంబర్ 22(నిజం చెపుతాం)అమ్మపురం రోడ్డులో గల హెచ్పి పంపు ఎదురుగా వెలిసిన శ్రీ భద్రకాళి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనవి కలశ స్థాపన చెయ్యడం అయినది ఈరోజు అమ్మవారు భద్రకాళి మాత అవతారంలో మనకు దర్శనమిచ్చినారు 20 మంది పైగా స్వాములు భద్రకాళి మాత దీక్ష తీసుకున్నారు ఈసారి అమ్మవారు ఉత్సవాలు ప్రత్యేకంగా 11 రోజులు జరుగుతాయి ఇలాంటి ఈ 11 రోజు ఉత్సవాలు 50 సంవత్సరాలకు



ఒకసారి వస్తాయి ఈ 11 రోజుల్లో అమ్మవారు 11 అవతారాలతో మనకు దర్శనం ఇస్తారు అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని మనవి ఆలయ అర్చకులు వెన్నప్ప సంతోష్ సౌజన్య వారి ఆధ్వర్యంలో అభిషేకాలు పూజా కార్యక్రమాలు జరుగుచున్నవి

భద్రకాళీ మాత శరణంమామ భద్రకాళి మాత శరణం మామ

# జడ్చర్ల నియోజకవర్గ డిజిటల్ మీడియా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

జడ్చర్ల సెప్టెంబర్ 22,(నిజం చెపుతాం) నియోజకవర్గంలో సోమవారం నియోజకవర్గ డిజిటల్ మీడియా నూతన కమిటీని డిజిటల్ మీడియా మిత్రుల సమక్షంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల దృష్టికి తీసుకుపోతూ ప్రజలకు అధికారులకు సంధానకర్తలుగా ప్రజా సమస్యలను అధికారులకు చేరడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న యూట్యూబ్, ఆన్లైన్ పేపర్, ఈ పేపర్ కు సంబంధించిన జర్నలిస్టులు బాలానగర్, రాజాపూర్, జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డిజిటల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా మక్సద్ అలీ, ప్రధాన కార్యదర్శిగా జి మహేష్, ఉపాధ్యక్షులుగా నరసింహ మిడ్జిల్, మైబు రాజాపూర్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా



రుక్కుద్దీన్ , ఈసీ మెంబర్లుగా కృష్ణ, రమేష్, వినయ్, మహేష్, గౌరవాధ్యక్షులుగా కడమంచి చెన్నయ్య, సలహాదారులుగా న్యాయవాది నర్సింగరావు లను జడ్చర్ల నియోజకవర్గం డిజిటల్ మీడియా నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ట్రైన్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని రక్షించిన 108 సిబ్బంది

**- ప్రాణరక్షణలో ముందు వరుసలో నిలిచిన ఈఎంటి సురేందర్ %-% పైలట్ బాలాజీ నాయక్**

**-స్థానికులతో కలిసి ఆసుపత్రికి తరలింపు %-% ప్రజల ప్రశంసలు కురిపించిన ఘటన**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నిజం న్యూస్, సెప్టెంబర్ 22:ఉదయం 7 గంటల 9 నిమిషాలకు ఐ ఆర్ సి ఎస్ హనుమకొండ 108 అంబులెన్స్‌కు అత్యవసర కాల్ రావడంతో వెంటనే ఈఎంటి సురేందర్, పైలట్ బాలాజీ నాయక్ స్పందించి న్యూ షాంపేట్ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పత్తి పొలాల వద్దకు చేరుకున్నారు.అక్కడ ఒక వ్యక్తి తీవ్రమైన గాయాలతో పడి ఉండగా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అతడు కొన్ని రోజుల క్రితమే రైలు ప్రమాదానికి గురై ఉంటాడని భావిస్తున్నారు. ఆ వ్యక్తి శరీరమంతా గాయాలతో ఉండి, పురుగులు పట్టిన బట్టలతో ఇన్ఫెక్షన్ వ్యాపించి భరించలేని దుర్వాసన వస్తోంది. ఈ దృశ్యం చూసి స్థానిక రైతు వెంటనే 108కు సమాచారం ఇచ్చాడు.ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఎలాంటి భయాందోళన లేకుండా ముందుకు వచ్చి పురుగులు పట్టిన బట్టలను తొలగించి గాయాలను శుభ్రపరిచి ప్రథమ చికిత్స అందించారు. బాధితుడు తీవ్రమైన శ్వాస సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో వెంటనే ఆక్సిజన్ అమర్చి ప్రాణాపాయ స్థితి నుంచి బయటకు తేవడానికి కృషి చేశారు. అనంతరం స్థానికుల సహకారంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఈ సేవలో ముఖ్యంగా 108 సిబ్బంది సురేందర్, బాలాజీ నాయక్ తో పాటు స్థానికులు మడిశెట్టి శ్యామ్, ఉయ్యాల రంజిత్, నర్మెట్టి శ్రవణ్ కీలక పాత్ర పోషించారు.ఈ సంఘటన చూసిన ప్రజలు 108 సిబ్బంది సేవలను కొనియాడుతూ %-% “మీరు నిజమైన ప్రాణ రక్షకులు బ్రదర్స్%ొ% చాలా గొప్ప సేవ అందిస్తున్నారు” అని ప్రశంసలు కురిపించారు. ప్రజల ఆపద్బాంధవంగా నిలుస్తున్న 108 అంబులెన్స్ మరోసారి తమ అంకితభావాన్ని నిరూపించింది.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు కలశ స్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):భక్తి శ్రద్ధలతో ప్రారంభమై శరన్నవరాత్రి ఉత్సవాలు %-% కలశ స్థాపన సోమవారం అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు చేశారు. అనపర్తి నియోజకవర్గంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనపర్తి గ్రామ దేవత వీరుళ్ళమ్మ ఓం శక్తి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శారద శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు కలశ స్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థలదాత, ఆలయ కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# ఫ్యాక్టరీలు తొలగించాలి మత్స్యకారులకు న్యాయం జరగాలి

– ఉప్పాడ అమీనాబాద్ పెద్ద ఎత్తున మత్స్యకారులు నిరసన



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపేట మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 22ఫ్యాక్టరీల ద్వారా వచ్చే కెమికల్స్ వల్ల సముద్రంలోకి వదలడం వల్ల మత్స్య సంపద నశించిపోతుందని రానున్న రోజుల్లో మత్స్యకారుల జీవన ఉపాధి చాలా కష్టమవుతుందని సమావేశంలో పలువురు మత్స్యకారులు మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్నత అధికారులకు ఎన్నో మత్స్యకారులు బాధలను వినతి పత్రాల కింద సమర్పించామని న్యాయం జరగలేదని ధర్నాకి ఏకపక్షంగా మత్స్యకారులు నిర్ణయం తీసుకుంటున్నారు. కోనపాపేట ఉప్పాడ అమీనాబాద్ మూలపేట తదితర గ్రామాలనుంచి మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని వారి బాధలను వినిపించారు. కార్యక్రమం అనంతరం మసికారులందరూ ర్యాలీ రూపంలో పోలీస్ స్టేషన్కు మరియు ఎంఆర్ఓ ఆఫీస్ కు రేపు జరగబోయే కార్యాచరణ నిమిత్తం ధర్నాకి అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది

# ద్రాక్షారామ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 22..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం ద్రాక్షారామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి.సోమవారం ఉదయం ఆలయ సహాయ కమిషనర్ కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని,ఆలయ అర్చకులు సంకల్పం చేసి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించినారు.అనంతరం వైదిక కలపాలు, వేదపారాయణలు, సూర్య నమస్కారాలు,మహా లింగార్చనలు,అమ్మ వారి అనుష్ఠానములు,శ్రీ చక్ర నవ్వర్ణార్చన, సాయంత్రం 6 గంటల నుండి సువర్ణ,రజిత,విశేష పుష్పార్చన, చతుర్వేదస్వస్తి నీరాజన మంత్ర పుష్పాలు సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహించి రాత్రి కవాటబంధానం చేసారు .పది రోజులుపాటు సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, సువర్ణ పుష్పార్చన జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో బాలా త్రిపుర సుందరి అవతారంలో మాణిక్యాంబ అమ్మవారు సోమవారం దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ప్రతిరోజు సప్తగిరి హేచరీస్ శ్రీరాంపురం అండ్ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ తోటపేట అధినేత సత్తి సుబ్బారెడ్డి అన్న ప్రసాద వితరణ చేయనున్నట్లు వెంకట దుర్గా భవాని పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన అవగాహన సదస్సు

కాకినాడ, సెప్టెంబర్ 22 (నిజం ప్రతినిధి):ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్(పీఎంఏవై) లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే నిమిత్తం అంగీకార-2025 కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జేసీ రాహుల్ మీనా.. హౌసింగ్ అధికారులతో కలిసి అంగీకార-2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ అంగీకార -2025 కార్యక్రమం జిల్లాలో ఈ నెల 04 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పీఎంఏవై-అర్బన్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రయోజనాలు, పీఎం సూర్య ఘర్, నిర్మణ పనులు పూర్తైన ఇండ్లకు గృహ ప్రవేశాలు చేసి ప్రారంభించడం వంటి ఇతర సదుపాయాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని జేసీ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటరావు వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ ఇతర హౌ సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ పంటలతోనే ఆరోగ్యమైన తెలంగాణ సాధ్యం



**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)గద్వాల్ పట్టణ కేంద్రంలో బ్రహ్మకుమారీస్ ఆశ్రమం లో మంజుల ఆధ్వర్యంలో



అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ పూర్వకాలం మనుషులు జంతువుల పచ్చి మాంసం తింటూ బ్రతికే వాళ్ళు కొంతకాలం తర్వాత మాంసాన్ని కాల్చి తినడం కొంతకాలం తర్వాత వండి తినడం నేర్చుకున్నారు అని అన్నారు. పూర్వం వ్యవసాయం చేస్తే రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు, గేదెలు అధికంగా ఉండడంతో వాటి పేడను వ్యవసాయం పొలంలో చల్లి ఆర్గానిక్ వ్యవసాయం చేసే వారిని అన్నారు. నేటి కాలంలో రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు ,గేదెలు కనిపించకుండా తగ్గాయి కాబట్టి జంతువుల పేడ లేకపోవడంతో రసాయనాలు వాడి పంటలు పండిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ రెడ్డి, అయ్యప్ రెడ్డి, అరుంధతి,వనపర్తి మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, గద్వాల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వెంకటేష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన సేపక్ తక్రా క్రీడా పోటీలు

- పురుషుల విభాగంలో విన్నర్ గా హైదరాబాద్
- బాలికల విభాగంలో విన్నర్ గా నిజామాబాద్
- బహుమతులు ప్రధానం చేసిన డిఎస్పీ వెంకటేశ్వరరావు
- వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్







**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 21 న ప్రారంభమైన 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్ తక్రా క్రీడా పోటీలు సోమవారం తో ముగిశాయి. రెండు రోజులపాటు ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ పోటీలకు తెలంగాణలోని గతంలో ఉన్న ఉమ్మడి పది జిల్లాల నుంచి పురుషుల విభాగం నుంచి పది జట్లు బాలికల విభాగం నుంచి 10 జట్లు ఈ పోటీలో పాల్గొన్నట్లు సెపక్తక్రా క్రీడా పోటీల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిర్వాహకులు బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సెపక్ తక్రా పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు రన్నర్ గా నిలువగా విన్నర్ గా ఆదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను కనపర్చినట్లు నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా బాలికల విభాగంలో రన్నర్ గా నిజామాబాద్ బాలికలు మొదటి స్థానం సాధించగా విన్నర్ గా హైదరాబాద్ బాలికల జట్టు నిలిచిందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో రన్నర్ విన్నర్ గా గెలుపొందిన పురుషులు బాలికల జట్టు కెప్టెన్ లతోపాటు క్రీడాకారులకు ప్రధమ ధృతీయ బహుమతులను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడా పోటీల నిర్వాహకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు తో పాటు సిఐ కృష్ణ, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్, వెంకట్రాం రెడ్డి, దొంత అశోక్ శెట్టి, తో పాటు క్రీడాకారులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


# గొల్లపాలెం టు కుయ్యేరు రోడ్డు ప్రారంభమెప్పుడు?

**- పాత టెండర్ల రద్దు చేస్తేనే నిర్మాణానికి మోక్షం కలిగేనా?**
**- మంత్రిగారు ఇప్పటికైనా పట్టించుకుంటారా?**



కాకినాడ, సెప్టెంబరు 22 (నిజం ప్రతినిధి)కాజులూరు మండలం గొల్లపాలెం నుండి కుయ్యేరు వెళ్లే రహదారి గత ప్రభుత్వం హయాం నుండి పాడైపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈ రహదారిపై దృష్టి సారించకపోవడం మంత్రి పరిపాలనా దక్షత స్పష్టమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే నియోజకవర్గానికి మంత్రిగా ఉన్న వేణు ఈ రహదారిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనుకోకుండా తిరిగి మరలా ఇదే నియోజకవర్గానికి సుభాష్ మంత్రిగా అవకాశం దక్కింది. ఏలేశ్వరం రోడ్డుపై 27-6-25 తేదీ ఏఎస్ఆర్ జిల్లా గ్రీవెన్స్ లో ఏలేశ్వరం రోడ్డుపై ఫిర్యాదు చేయుట జరిగింది. ఎల్. ఆర్. నెంబర్ 1105/ ఎన్ డి బి/ ఫేస్ 1 /ఏ ఈ ఈ (టి)2020 తేదీ 20.5. 2025 కాంట్రాక్టర్ కి నోటీసు ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరగాలంటే స్వయంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుంటే గాని ఈ రహదారి తో పాటు జి వేమవరం టు గొర్రిపూడి , కరప నుండి ఇంద్ర పాలెం, పెద్దాపురం డివిజన్లో ఏలేశ్వరం టు జెడ్ అన్నవరం జంక్షన్, రాజుపాలెం రోడ్డు, రాజమండ్రి డివిజన్లో 4 రోడ్లు మొత్తం 9 రోడ్లు 2019 రేట్ల ప్రకారం సుమారు 160 కోట్లు గా యూనిట్ టెండర్ ఇవ్వటం జరిగింది. ఇందులో సుమారు 14 కోట్ల రూపాయల పనులు 2020-21 సంవత్సరంలో పనిచేసారు. కానీ నేటి వరకు పనిచేసిన కాంట్రాక్టరుకు బిల్లులు రాకపోవడం వలన పనిచేయడానికి ముందుకు రాకపోవడంతో గ్రామాలకు వెళ్లడానికి రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల బాగు కోరే ఎమ్మెల్యేలు తుని, శంఖవరం, జగ్గంపేట కాకినాడ రూరల్, రామచంద్రపురం నియోజకవర్గం మంత్రి సుభాష్ ఈ సమస్యను సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కారం జరిపి గత పాలకులు చేసిన తప్పిదాన్ని మరల కూటమి ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ మండలం తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము కాకినాడ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు 415 అర్జీలు



కాకినాడ, సెప్టెంబర్ 22 (నిజం ప్రతినిధి):కలెక్టర్ కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, డీపీవో రవికుమార్, కెఆర్సీసి ఎస్డీసీ జి.రత్నమణి ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం -415 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వం పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారుకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





**- జయ రాములు గౌడ్**
**-అధ్యక్షుడుగా పాండవుల లక్ష్మణ్ గౌడ్**
**-సోషల్ మీడియా కన్వీనర్ గా గడ్డం కపిల్ గౌడ్**

రాజపేట,సెప్టెంబర్ 22(నిజంచెపుతాం) తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాజపేట మండలం 6వ సర్వసభ్య సోమవారం ఎన్.కె కన్వెన్షన్ హాల్లో అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాములు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయరాములు గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై సమావేశంలో చర్చించారు. అనంతరం మండల గీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాజపేట మండల నూతన అధ్యక్షుడిగా పాండవుల లక్ష్మణ్ గౌడ్ 3వసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా గొపగాని యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా రంగా నరేష్, భీమగాని గోపాల్, జెల్లా రమేష్,డొంకెన పాండు మరియు సోషల్ మీడియా మండల కన్వీర్ గా గడ్డం కపిల్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని, కార్మికుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సహకరించిన గీతా కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు కై ఉద్యమిస్తాం

**- లాయర్స్ పోరం అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**




సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 21,(నిజం చెపుతాం):భువనగిరి జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రధాన కోర్టు ఆవరణలో భువనగిరి అడ్వకేట్స్ బార్అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,సీనియర్ న్యాయవాదుల తో కలిసి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్స్ తిరుగుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పటు కోసమై ఉద్యమించాలని చైతన్య పరుస్తున్నాం. న్యాయవాదులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలురక్షణ చట్టాలు ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తాం రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేసే వారిని ఎన్నుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వెంకటయ్య గౌడ్,మాజీ అధ్యక్షులు జూకంటి రవీందర్ సీనియర్ న్యాయవాదులు రవీందర్ రెడ్డి,నరసింహారెడ్డి,చేకూరి ఐలయ్య,ఏరా రేణుక,నరహరి,మహేందర్, వెంకటయ్య,జూనియర్ న్యాయవాదులు బాలరాజ్ బాలకృష్ణ, తదితరులు,పాల్గొన్నారు

# ఆరుట్ల గ్రామంలో నూతన వ్యాయమశాల ప్రారంభం





ఆరుట్ల,సెప్టెంబర్21,(నిజం చెపుతాం): ఆరుట్ల గ్రామంలో నూతనంగా వ్యాయామశాల ప్రారంభించారు మాజీ,తాజా ప్రజా ప్రతినిధులు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మానవ శరీరానికి శారీరక శ్రమ లేనందునే అనేక వ్యదులు వచ్చి ఆసుపత్రులపాలు అవుచ్నురని,యువత 20 సంవత్సరాలలోనే 60 సంవత్సరాల వారిగా మారుతున్నారని,అందుకే ప్రతి నిత్యం ప్రతీ ఒక్కరు రోజుకు ఉదయం,సాయంత్రం ఒకగంట పాటు వ్యాయామం చేయడం ద్వార ఆరోగ్యంగా ఉండవచని పిలుపు ఇచ్చారు. అందుకే పెద్దలు ఆరోగ్యం మే మహాభాగ్యం అని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో యువత చేడు వ్యాసనాలకు అలవాటు పడుద్దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ తాజా ప్రజాప్రతీనిదులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఆసంగళ్ళ మాదయ్యా, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ చీరాల రమేశ్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యూసూప్ ఆలీ,ఎండి సలాం ఆజాద్,మార్కెట్కమిటి డైరెక్టర్ సాతిరి ఎల్లయ్య,జాని పాష,ప్రజా సంఘల నాయకులు కంబాలపల్లి భాస్కర్,సిపిఎం నాయకులు పుల్లగళ్ళ గోపాల్,సుంకరి,యాదయ్యా గౌడ్,జిమ్ నిర్వాహకులు,నిర్వాహకులు ఎండి గాలాబ్బాయి,ఎండి జహంగీర్,ఎండి గప్పర్,గ్రామస్తులు చంద్రయ్యా,రమణా రెడ్డి,భాష,మాసయ్య,సికిందర్ రెడ్డి, రామును,జంగయ్య,వెంకన్న,రమేశ్, రాజు,విద్యాసాగర్,తదితరులు,పాల్గొన్నారు.

# దసరా దీపావళి కానుకగా జిఎస్టి తగ్గింపు






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర ఎమ్మెల్సీ ఆదిరెడ్డి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్,గూడూరు నారాయణ రెడ్డి,వేముల అశోక్,జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ నూతన జీఎస్టీ తగ్గింపుతో అమల్లోకి రావడంతో పేద మధ్యతరగతి మరియు విద్యార్థులకు రైతులకు ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని అన్నారు. విదేశీ వస్తువులు వద్దు ప్రదేశి వస్తువులను ఉపయోగిద్దాం అని మన దేశంలోని ప్రదేశి ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. లోకల్,వోకల్,గ్లోబల్ నిరాదంతో బిజెపి ప్రభుత్వం ముందుకు పోతుందని గుర్తు చేశారు. విదేశీ వస్తువులను వినియోగం ద్వారా మన ఆర్థిక నిధుల నుండి 60 శాతం టాక్సీ రూపంలో విదేశాలకు లాభం చేకూరుతుందని ప్రదేశ్ వస్తువులను ప్రోత్సహిస్తే దేశం మరింత ఆర్థికంగా బలపడి ముందుకు పోతుందని అన్నారు. ఎన్ని సుంకాలను భారతదేశంపై పెంచుకున్న అమెరికా అధ్యక్షులు ట్రంపు భారత దేశాన్ని ఏమి చేయలేరని అన్నారు,భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉందని అన్నారు, ఇప్పటికే చైనా,నేపాల్,శ్రీలంక దేశాలను ఆర్థికంగా కులగొట్టిందని అన్నారు, దేశవ్యాప్తంగా 50 లక్షల కుటుంబాలు టాక్స్ పెయిర్ చేసేవారని ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలతో 80 లక్షల మంది టాక్స్పేర్ చేస్తున్నారని జీఎస్టీ తగ్గింపుతో ఎంతోమంది టాక్స్ పెయిర్ చేయడానికి ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు,ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో దేశ ప్రగతిని ఒకసారి చూడండి దేశవ్యాప్తంగా హైవేలు ఫోర్ వేలు సిక్స్ వేలు గ్రీన్ హైవేల పేరిట లక్షలాద కోట్ల రూపాయలతోటి రోడ్లన్నీ విస్తరించి దేశ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 70 విమాన ఆశ్రయాలు ఉన్న మన దేశంలోనే గత పది సంవత్సరాల్లోనే 150 విమానాశ్రయాలను విస్తరించుకున్నామని గుర్తు చేశారు. వీటితోపాటు వ్యాపార పారిశ్రామికంగా రైల్వే విధానాలు ఎంతో అభివృద్ధి చెందని ప్రధాని నరేంద్ర మోడీని విశ్వ గురువుగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు, జిఎస్టి తగ్గింపుతో దేశానికి దసరా దీపావళి పండుగ ముందుగానే వచ్చిందని ప్రజలంతా జిఎస్టి తగ్గింపు ఆశయం ప్రకటిస్తున్నారని అన్నారు,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో చేనేత వృత్తులు స్వదేశీ హాయ్ండ్లు వస్త్రాలు నాణ్యమైన ఉత్పత్తులను ఉపయోగించే వారమని గుర్తు చేశారు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఏం రామచంద్రరావుకు పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాశం భాస్కర్,రచ్చ శ్రీనివాస్, సిఎన్ఆర్ మాయ దశరథ,అచ్చయ్య మోహన్ రెడ్డి,కోటి భరద్వాజ్ నందు,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం కార్యకర్తలు నాయకులు తదితరు పాల్గొన్నారు.